11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 77 పేజీలు :12 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : విశాఖపట్నం | ఆదివారం 23 నవంబర్ 2025 | వెల : 5/-రూ ॥

VOLUME :12 ISSUE :77 PAGES :12 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : VISAKHAPATNAM | SUN 23 NOVEMBER 2025 | PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# సత్యసాయి సేవలు చిరస్మరణీయం

## రాష్ట్రపతి ముర్ము, సీఎం చంద్రబాబు

- పుట్టపర్తిలో సత్యసాయి శత జయంతి వేడుకలు
- ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- మానవ సేవే మాధవ సేవ అని బాబా చాటారన్న ముర్ము
- బాబా బోధనలు ప్రపంచ శాంతికి దోహదపడతాయన్న సీఎం చంద్రబాబు
- మానవ సేవలో సత్యసాయి ట్రస్ట్ ఆదర్శనీయమన్న నేతలు
- ట్రైబల్ ఉమెన్ హెల్త్ కేర్ కార్యక్రమం ప్రారంభం



పెన్ పవర్ డెస్క్:శ్రీ సత్యసాయి బాబా నిరంతరం బోధించిన సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ వంటి మార్గాలు అనుసరణీయ మని, లోక కల్యాణం కోసమే ఆయన పాటుపడ్డారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. పుట్టపర్తిలో జరుగుతున్న సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుతో కలిసి ఆమె సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. అంతకుముందు విమానాశ్రయంలో రాష్ట్రపతికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, ఇతర అధికారులు ఘన స్వాగతం పలికారు.

**లోక కళ్యాణమే సత్యసాయి లక్ష్యం: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

ఈ వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ.. "సత్యసాయి జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం నా భాగ్యం. 'మానవ సేవే మాధవ సేవ' అని నమ్మిన మహానుభావుల్లో ఆయన అగ్రగణ్యులు. సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ జాతి నిర్మాణం కోసం విశేష కృషి చేస్తోంది. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశం కోసం పనిచేయాలి" అని పిలుపునిచ్చారు. 1969 నుంచే మహిళా సంక్షేమానికి బాబా ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు.

**బాబా బోధనలు ప్రపంచ శాంతికి మార్గం: సీఎం చంద్రబాబు**

సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ""లవ్ ఆల్.. సర్వ్ ఆల్' అనేదే బాబా సిద్ధాంతమని, ఆయన ప్రవచించిన పంచ సూత్రాలు పాటిస్తే ప్రపంచం


వివరాలు 2లో..



సత్యసాయి సిద్ధాంతానికి టెక్నాలజీ జోడింపు...

## 2047 నాటికి భారత్ నంబర్ వన్

- సాయి సిద్ధాంతాలకు ఆధునిక సాంకేతికతను జోడించి ముందుకు సాగుతామన్న సీఎం
- భవిష్యత్ టెక్నాలజీలన్నింటినీ ఆంధ్రప్రదేశ్‌కు తీసుకొస్తామని వెల్లడి
- సాయి స్ఫూర్తితో సంపన్న, ఆరోగ్యవంతమైన సమాజం నిర్మిద్దామని పిలుపు



పెన్ పవర్ డెస్క్:2047 నాటికి భారత్‌ను ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలపడమే లక్ష్యమని, శ్రీ సత్యసాయి అందించిన మానవతా విలువలకు ఆధునిక సాంకేతికతను జోడించి ఈ లక్ష్యాన్ని సాధిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పట్టభద్రులైన విద్యార్థులకు

వివరాలు 2లో..

## అలా చేస్తే నిధులివ్వను

మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వ్యాఖ్యలు వివాదాస్పదం



- బారామతిలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అజిత్ పవార్
- తమ పార్టీ అభ్యర్థులను తిరస్కరిస్తే నిధులు కేటాయింపులో అలాగే ఉంటానని వ్యాఖ్య
- అజిత్ పవార్ ఓటర్లు బెదిరిస్తున్నారన్న విపక్షాలు

పెన్ పవర్ డెస్క్:ఎన్సీపీ అభ్యర్థులను గెలిపిస్తేనే అభివృద్ధికి నిధుల కొరత లేకుండా చూస్తానని మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంం

వివరాలు 2లో..

## బెంగళూరులో ప్రైవేటు ఫంక్షన్‌లో పక్కపక్కనే జగన్, కేటీఆర్




- పక్కపక్కనే కూర్చుని ముచ్చటించుకున్న జగన్, కేటీఆర్
- ఇద్దరు కలిసి ఫంక్షన్ హాలులోకి వస్తున్న వీడియోలు వైరల్
- కేటీఆర్ చెబుతుంటే వింటూ కూర్చున్న జగన్

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒకే వేదికపై కలుసుకున్నారు. ఈరోజు సాయంత్రం బెంగళూరులోని ఓ ప్రైవేటు కార్యక్రమంలో వీరిద్దరు పాల్గొన్నారు. పక్కపక్కనే కూర్చుని కాసేపు ముచ్చటించారు. కేటీఆర్

వివరాలు 2లో..

వైద్యుల నిర్లక్ష్యంపై సీఎం సీరియస్..

## కఠిన చర్యలకు ఆదేశం





- కాకినాడ, రాజమండ్రి ఆసుపత్రుల్లో వైద్య నిర్లక్ష్యంపై సీఎం ఆగ్రహం
- కాకినాడలో ఇంజెక్షన్ వికటించి 8 నెలల గర్భిణి మృతి
- రాజమండ్రిలో రోగికి గడువు ముగిసిన మందుల పంపిణీ
- బాధ్యులైన వైద్యులు, సిబ్బందిపై చర్యలకు చంద్రబాబు ఆదేశం
- ఇలాంటి ఘటనలు పునరావృతం కావొద్దని అధికారులకు హెచ్చరిక

వివరాలు 2లో..

రైతులకు అన్యాయం జరగనివ్వం..

## సీఆర్డీఏ మీటింగ్ లో మంత్రి నారాయణ

- సీఆర్డీఏ కార్యాలయంలో ఈరోజు సమావేశమైన త్రిసభ్య కమిటీ
- రైతు జేఏసీ ప్రతినిధులు కూడా హాజరు
- రైతులు లేవనెత్తిన అంశాలపై చర్చ



పెన్ పవర్ డెస్క్:ప్రభుత్వంపై విశ్వాసంతో రాజధాని ని ర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగ నివ్వబోమని ఏపీ పురపాలక శాఖ మం త్రి నారాయణ స్పష్టం చేశారు. ఈమే రకు ఈ రోజు ఉదయం జరిగిన

వివరాలు 2లో..

## ఎలారిక్కిం సౌగ్యమా?

### తమిళంలో పలకరించిన నారా భువనేశ్వరి

- కుప్పం నియోజకవర్గంలో నారా భువనేశ్వరి పర్యటన
- ఆధార్ కార్డు లేకపోవడంతో ఆర్టీసీ బస్సులో టికెట్ కొనుగోలు
- చంద్రబాబు తరపున తాను ప్రజల వద్దకు వచ్చానన్న భువనేశ్వరి
- తమిళ ప్రసంగం, కోలాటంతో స్థానికులను ఆకట్టుకున్న వైనం

వివరాలు 2లో..



జీ20 వేదికగా ప్రధాని మోదీ 4 కీలక ప్రతిపాదనలు..

## ప్రపంచ అభివృద్ధికి కొత్త దారి!



- జీ20 సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగం
- సాంప్రదాయ విజ్ఞానం కోసం 'గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపాజిటరీ' ఏర్పాటుకు సూచన
- ఆఫ్రికాలో 10 లక్షల మంది శిక్షకుల తయారీకి ప్రత్యేక కార్యక్రమం
- డ్రగ్స్-టెర్రర్ నెట్‌వర్క్‌పై ఉమ్మడి పోరుకు ప్రపంచ దేశాలకు పిలుపు
- ఆరోగ్య అత్యవసర సేవల కోసం గ్లోబల్ రెస్పాన్స్ టీమ్ ఏర్పాటుకు ప్రతిపాదన

పెన్ పవర్ డెస్క్:దక్షిణాఫ్రికాలోని జొహాన్నెస్‌బర్గ్‌లో శనివారం ప్రారంభమైన జీ20 దేశాధినేతల శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచానికి సరికొత్త మార్గాన్ని నిర్దేశించారు. ప్రారంభ సెషన్‌లో ప్రసంగించిన ఆయన.. ప్రపంచ

వివరాలు 2లో..

## గుర్తు లేదు, మర్చిపోయా..

విచారణలో ఐబొమ్మ రవి పొంతన లేని సమాధానాలు

- ఐ-బొమ్మ రవి మూడో రోజు విచారణ... దేశ, విదేశాల్లోని సంబంధాలపై ఆరా
- రవిని ఐదు రోజుల పోలీసుల కస్టడీకి ఇచ్చిన నాంపల్లి కోర్టు
- మూడో రోజు ముగిసిన ఐ-బొమ్మ రవి విచారణ
- విదేశాల్లోని లింకులు, ఆస్తులపై ప్రశ్నించిన అధికారులు



పెన్ పవర్ డెస్క్:మూడో రోజు ఐ బొమ్మ రవి కస్టడీ విచారణ ము గిసింది. విచారణలో పోలీసులకు రవి ఏమాత్రం సహకరించడం లేదు. అధికారులు ఏది అడిగినా విచారణకు ఏమాత్రం సహకరించడం లేదు. పొంతన లేని సమాధానాలు చెబుతున్నాడని పోలీసులు చెబుతున్నారు. యూజర్ ఐడీ, పాస్ వర్డ్ లు అడిగితే గుర్తు లేదు, మరిచిపోయా అని సమాధానం ఇస్తున్నాడు రవి. ఎథికల్ హ్యాకర్ల సహాయంతో హార్డ్ డిస్క్ లు, పెన్ డ్రైవ్ లు ఓపెన్ చేయిస్తున్నారు పోలీసులు. ఫ్రాన్స్, నెదర్లాండ్స్ లో మెయిన్ సర్వర్లు

వివరాలు 2లో..

## మా కుటుంబానికి చెందిన ఈ సినిమా హాల్ అప్పట్లో పెద్ద పొలిటికల్ సెంటర్



పెన్ పవర్ డెస్క్:టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తన పాత జ్ఞాపకాలను నెమరేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. నెల్లూరులోని తమ కుటుంబానికి చెందిన శ్రీనివాసమహల్ సినిమా హాల్ స్థలాన్ని సందర్శించినప్పుడు

వివరాలు 2లో..

సొంత పార్టీలోని 'కామ పిశాచుల'ను కంట్రోల్

## చేయడంలో స్టాలిన్ విఫలమయ్యారు

- డీఎంకే పాలనలో మహిళలపై దాడులు పెరిగాయన్న పళనిస్వామి
- విల్లుపురం డీఎంకే నేత లైంగిక వేధింపుల ఘటనపై తీవ్ర ఆగ్రహం
- సొంత పార్టీ నేతలనే అదుపు చేయలేని స్టాలిన్ రాష్ట్రాన్ని ఏం కాపాడతారని ప్రశ్న
- నిందితులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

పెన్ పవర్ డెస్క్:తమిళనాడులో అధికార డీఎంకే ప్రభుత్వంపై అన్నాడీ ఎంకే ప్రధాన కార్యదర్శి, ప్రతిపక్ష నేత ఎడప్పాడి కె. పళనిస్వామి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సొంత పార్టీలోని 'కామ పిశాచుల'ను అదుపు చేయడంలో ముఖ్యమంత్రి

వివరాలు 2లో..



# జీ20 వేదికగా ప్రధాని మోదీ 4 కీలక ప్రతిపాదనలు..

# ప్రపంచ అభివృద్ధికి కొత్త దారి!

- మొదటి పేజి తరువాయి

అభివృద్ధి ప్రమాణాలను పునఃపరిశీలిం చాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. సమ్మిళిత, సుస్థిర వృద్ధి లక్ష్యంగా పలు కీలకమైన, వినూత్నమైన నాలుగు కార్యక్రమాలను ప్రతిపాదించారు. ఆఫ్రికా ఖండం తొలిసారిగా జీ20 సదస్సుకు ఆతిథ్యం ఇస్తున్న తరుణంలో, అభివృద్ధికి కొత్త నిర్వచనం ఇవ్వడానికి ఇదే సరైన సమయమని ఆయన అభిప్రాయపడ్డారు. 'సమ్మిళిత, సుస్థిర ఆర్థిక వృద్ధి' అనే అంశంపై జరిగిన ఈ సెషన్‌లో మోదీ మాట్లాడుతూ, భారతదేశపు ప్రాచీన నాగరికతా విలువలు, ముఖ్యంగా ఏకాత్మ మానవతావాదం (%×త్వస్త్రతీఝశ్రీ ఎబఝఅఱంఎ%) ప్రపంచానికి ఒక మార్గాన్ని చూపగలవని అన్నారు. అనంతరం తన ప్రసంగంలోని ముఖ్యాంశాలను 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు.

**నాలుగు ప్రతిపాదనలు ఇవే...!**

ప్రపంచ అభివృద్ధికి సంబంధించి నాలుగు వినూత్నమైన ప్రతిపాదనలను ఆయన ప్రపంచ దేశాల ముందు ఉంచారు. ప్రపంచ అభివృద్ధి పారామీటర్లను పునఃసమీక్షించి, సమ్మిళిత, సుస్థిర వృద్ధిపై దృష్టి పెట్టాల్సిన సమయం ఇదేనని మోదీ పిలుపునిచ్చారు.

మొదటి ప్రతిపాదనగా, జీ20 ఆధ్వర్యంలో 'గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపాజిటరీ'ని ఏర్పాటు చేయాలని మోదీ సూచించారు. పర్యావరణ అనుకూల, సాంస్కృతిక జీవన విధానాలను పరిరక్షించే సాంప్రదాయ విజ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందించేందుకు ఇది ఉపయోగపడుతుందని వివరించారు. దీనికి భారతీయ విజ్ఞాన వ్యవస్థ ప్రాతిపదికగా నిలుస్తుందని తెలిపారు. రెండో కీలక ప్రతిపాదనగా, ఆఫ్రికా అభివృద్ధికి 'జీ20-ఆఫ్రికా స్కిల్స్ మల్టిప్లయర్ ఇనిషియేటివ్'ను ప్రధాని ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా రాబోయే దశాబ్దంలో ఆఫ్రికాలో 10 లక్షల మంది సర్టిఫైడ్ శిక్షకులను తయారు చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రపంచ పురోగతికి ఆఫ్రికా అభివృద్ధి చాలా కీలకమని ఆయన స్పష్టం చేశారు.

అలాగే, డ్రగ్స్-టెర్రర్ సంబంధాలను ఎదుర్కోవడంపై మరో ముఖ్యమైన ప్రతిపాదన చేశారు. ఫెంటానిల్ వంటి ప్రమాదకరమైన సింథటిక్ డ్రగ్స్ వ్యాప్తిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ అక్రమ రవాణాను అడ్డుకోవడానికి, ఉగ్రవాదానికి నిధులు అందకుండా చేయడానికి జీ20 దేశాలన్నీ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. చివరగా, 'జీ20 గ్లోబల్ హెల్త్‌కేర్ రెస్పాన్స్ టీమ్'ను ఏర్పాటు చేయాలని మోదీ సూచించారు. ఆరోగ్య అత్యవసర పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో వేగంగా స్పందించేందుకు జీ20 దేశాల వైద్య నిపుణులతో ఈ బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆయన అభిప్రాయపడ్డారు.

## ఎడిటర్ వ్యూ

## కేశినేని పై స్థాయిలో నేతలకు టచ్ లోకి వెళ్లినట్లుందిగా?

విజయవాడ మాజీ పార్లమెంటు సభ్యుడు కేశినేని నాని తిరిగి రాజకీయంగా యాక్టివ్ కావాలని భావిస్తున్నట్లుంది. తన సోదరుడు కేశినేని శివనాథ్ పై ఇటీవల కాలంలో సొంత పార్టీ నేతల నుంచి వస్తున్న విమర్శలతో ఆయన మరొకసారి రాజకీయంగా తానేంటో చూపాలనుకుంటున్నారు. సాధారణ ఎన్నికలకు ఇంకా మూడేళ్ళ సమయం ఉంది. అయితే కేశినేని నాని గత ఎన్నికలకు ముందు వైసీపీలో చేరినప్పటికీ, ఆయన ఇప్పుడు మనసు మార్చుకుని బీజేపీ లో చేరాలని నిర్ణయించుకున్నారని తెలిసింది. పదేళ్ల పాటు పార్లమెంటు సభ్యుడిగా ఉన్న కేశినేనినాని ఢిల్లీలో తనకున్న పరిచయాలతో త్వరలోనే బీజేపీ తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం.

**వరసగా రెండు సార్లు గెలిచి...**

విజయవాడ పార్లమెంటుకు 2024, 2019 ఎన్నికల్లో గెలిచిన కేశినేని నాని ఏనాడూ పెద్దగా విమర్శలు ఎదుర్కొనలేదు. ఇప్పుడు తన సోదరుడితో పోల్చుకుంటే కేశినేనినాని బెటర్ అన్న పేరును బెజవాడ ప్రాంతంలో తెచ్చుకున్నారు. దీంతో కేశినేని నాని మరోసారి విజయవాడ నుంచి పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారని పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. ఇటీవల బీజేపీ కేంద్ర నాయకత్వంలోకి టచ్ లోకి వెళ్లిన కేశినేని నాని హస్తిన కు వెళ్లి పార్టీ కండువా కప్పుకోవాలని సిద్ధమవుతున్నారని తెలిసింది. అన్నీ అనుకూలిస్తే వచ్చేఏడాది ఆరంభంలోనే ఆయన కమలం తీర్థం పుచ్చుకునే అవకాశాలున్నాయని చెబుతన్నారు. ఈ మేరకు ఆయన సన్నిహితులకు కూడా ఈ సమాచారం చెప్పినట్లు తెలిసింది.

**త్వరలో నియోజకవర్గాల పర్యటనలు...**

విజయవాడ అంటే ప్రేమ అని పిచ్చి అని కేశినేని నాని గతంలో ఒక సందర్భంలో తెలిపారు. విజయవాడ అంటే ప్రేమతోనే తాను రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ సేవ చేయడానికి ముందుంటానని తెలిపారు. అయితే సేవ చేయాలంటే రాజకీయాలు అవసరమని గుర్తించిన కేశినేని నాని త్వరలోనే బీజేపీ జెండా పట్టుకుని తిరిగే అవకాశాలున్నాయంటున్నారు. కేశినేని నాని రాజకీయంగా రీ ఎంట్రీ ఇవ్వాలంటూ ఆయన సన్నిహితులు కూడా వత్తిడి తెస్తున్నారు. అంతకు ముందుగానే కేశినేని నాని విజయవాడ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించి తన అనుచరులును, అభిమానులను కలుసుకుని సమావేశాలను ఏర్పాటు చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు వినికిడి. మొత్తం మీద కేశినేని తిరిగి యాక్టివ్ అవుతానని చెబుతుండటంతో కేశినేని అనుచరుల్లో పొలిటికల్ కిక్కు వచ్చిందట.

## అలా చేస్తే నిధులివ్వను

- మొదటి పేజి తరువాయి

శమ య్యాయి. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బారామతిలో నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడు తూ, ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను తిరస్కరిస్తే నిధుల కేటాయింపు విషయంలో తానూ అదే విధంగా వ్యవహరిస్తానని వ్యాఖ్యానించారు. స్థానికంగా ఎన్సీపీకి చెందిన 18 మంది అభ్యర్థులను గెలిపిస్తేనే ఆ ప్రాంత అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని ఆయన అన్నారు. హామీలను నెరవేర్చే విషయంలో తాను కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. "మీ వద్ద ఓట్లు ఉన్నాయి, నా వద్ద నిధులు ఉన్నాయి. మీరు తిరస్కరిస్తే నేను కూడా తిరస్కరిస్తాను" అని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర ఆర్థిక మంత్రిగా తన వద్ద నిధులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అజిత్ పవార్ వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు తీవ్రంగా స్పందించాయి. ఆయన ఓటర్లను బెదిరింపులకు గురిచేస్తున్నారని విమర్శించాయి. అజిత్ పవార్ తన సొంత నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు మాట్లాడుతున్నారని, ప్రజలు కట్టిన పన్నుల ద్వారానే నిధులు విడుదల అవుతాయని శివసేన (యూబీటీ) నేత అంబాదాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సొంత పార్టీలోని 'కామ పిశాచుల'ను కంట్రోల్ చేయడంలో స్టాలిన్ విఫలమయ్యారు

- మొదటి పేజి తరువాయి

ఎంకే స్టాలిన్ పూర్తిగా విఫలమయ్యారని ఆయన శనివారం ఒక ప్రకటనలో తీవ్ర ఆరోపణలు చేశారు. విల్లుపురానికి చెందిన డీఎంకే యూనియన్ కార్యదర్శి ఒకరు గత ఆరు నెలలుగా ఓ మహిళను లైంగికంగా వేధిస్తున్నారనే వార్తలు తనను దిగ్భ్రాంతికి గురిచేశాయని ఆయన పేర్కొన్నారు. బాధితురాలి ఫిర్యాదు ప్రకారం, నిందితుడు తన పార్టీ పలుకుబడిని అడ్డం పెట్టుకుని, "నన్ను పోలీసులేమీ చేయలేరు, ఇక్కడ నేనే పెద్ద మనిషిని" అని బెదిరిస్తూ వేధింపులకు పాల్పడినట్లు పళనిస్వామి తెలిపారు. ఈ ఒక్క ఘటనే డీఎంకే పాలనలో నెలకొన్న భయానక వాతావరణానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. అధికార పార్టీలో పలుకుబడి ఉన్న వ్యక్తుల చేతిలో మహిళలు నిరంతరం వేధింపులకు, దాడులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం స్టాలిన్‌ను పళనిస్వామి సూటిగా ప్రశ్నించారు. "డీఎంకే పాలనలో మహిళలు పడుతున్న బాధలపై ముఖ్యమంత్రి సమాధానం ఏమిటి? మహిళలకు రక్షణ కల్పించాల్సింది పోయి, ఇప్పుడు డీఎంకే నేతల నుంచే వారికి రక్షణ కల్పించాల్సిన దుస్థితి ఏర్పడిందా?" అని నిలదీశారు. తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్న పార్టీ నేతలపై చర్యలు తీసుకోవడంలో ముఖ్యమంత్రి పదేపదే విఫలమవుతున్నారని ఆయన ఆరోపించారు. "గతంలో ఓ మంత్రి సన్నిహితుడు అసభ్యకరమైన చర్యలకు పాల్పడిన ఘటన నుంచి, తాజాగా ఓ యూనియన్ కార్యదర్శిపై వచ్చిన క్రూరమైన ఆరోపణల వరకు.. సొంత పార్టీలోని లైంగిక నేరగాళ్లను నియంత్రించలేని నాయకుడిగా స్టాలిన్ నిరూపించుకున్నారు" అని పళనిస్వామి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణపై ప్రభుత్వం చేస్తున్న వాదనల విశ్వసనీయతను ఆయన ప్రశ్నించారు. "సొంత పార్టీ కార్యకర్తలనే క్రమశిక్షణలో పెట్టలేని ముఖ్యమంత్రి, మొత్తం తమిళనాడు ప్రజలను ఎలా కాపాడగలరు?" అని ఆయన ప్రశ్నించారు. విల్లుపురం ఘటన అత్యంత హేయమైనదని, తీవ్ర ఆందోళన కలిగించే విషయమని పేర్కొన్నారు. రాజకీయ జోక్యం లేకుండా నిందితుడిపై తక్షణమే కఠినమైన చట్టపరమైన చర్యలు ప్రారంభించాలని స్టాలిన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అధికారంలో ఉన్నవారు తమ మద్దతుదారులు చేసే నేరాల పట్ల ఉదాసీనంగా ఉన్నంత కాలం తమిళనాడులో మహిళల భద్రత సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలోని మహిళల భద్రత, గౌరవం కోసం తమ పార్టీ ప్రభుత్వంపై ఒత్తిడి కొనసాగిస్తుందని పళనిస్వామి పునరుద్ఘాటించారు.

# ఎలారిక్కిం సౌగ్యమా?:

## తమిళంలో పలకరించిన నారా భువనేశ్వరి

ఏపీ సీఎం చంద్రబాబు భార్య, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి కుప్పం నియోజకవర్గంలో పర్యటించారు. శాంతిపురం, రామకుప్పం మండలాల్లో జరిగిన పలు కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. ఈ పర్యటనలో కొన్ని ఆసక్తికర సంఘటనలు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా, ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఆమె, ఆధార్ కార్డు అందుబాటులో లేకపోవడంతో డబ్బులు చెల్లించి టికెట్ తీసుకోవడం అందరి దృష్టిని ఆకర్షించింది. వివరాల్లోకి వెళితే, శాంతిపురం మండలం కడపల్లె నుంచి తుమ్మిశి చెరువు వరకు భువనేశ్వరి మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా 'స్త్రీ శక్తి' పథకం అమలు గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. ఉచిత ప్రయాణానికి ఆధార్ కార్డు తప్పనిసరి కావడంతో, మహిళా కండక్టర్ ఆమెను ఆధార్ కార్డు చూపించమని కోరారు. తన వద్ద కార్డు లేదని, ఫోన్‌లో ఉన్నప్పటికీ దానిని ఇంటి వద్దే మర్చిపోయానని భువనేశ్వరి తెలిపారు. దీంతో కండక్టర్ నిబంధనల ప్రకారం టికెట్ తీసుకోవాలని సూచించగా, ఆమె వెంటనే అంగీకరించి డబ్బులు చెల్లించి టికెట్ కొనుగోలు చేశారు. అనంతరం నడింపల్లెలో జరిగిన సభలో భువనేశ్వరి మాట్లాడుతూ, తాను కుప్పం ఎందుకు వస్తున్నానో వివరించారు. రాష్ట్ర అభివృద్ధి

పనులతో చంద్రబాబు తీరిక లేకుండా ఉన్నారని, అందుకే ఆయన బదులుగా ప్రతి మూడు నెలలకు ఒకసారి తాను వచ్చి ప్రజల సమస్యలు తెలుసుకుంటానని చెప్పారు. తన ప్రసంగాన్ని తమిళంలో "ఎల్లారక్కుం సౌగ్యమా?" (అందరూ బాగున్నారా?) అంటూ ప్రారంభించి స్థానికులను ఆకట్టుకున్నారు. అంతకుముందు మహిళలతో కలిసి కోలాటం ఆడి వారిలో ఉత్సాహం నింపారు. ఈ పర్యటనలో భాగంగా తుమ్మిశి, విజలాపురం చెరువుల వద్ద జలహారతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కెనమాకులపల్లెలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించి, పర్యావరణ పరిరక్షణ బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని పిలుపునిచ్చారు.

## వైద్యుల నిర్లక్ష్యంపై సీఎం సీరియస్.. కఠిన చర్యలకు ఆదేశం

ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా చోటుచేసుకున్న రెండు వేర్వేరు సంఘటనలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాకినాడ, రాజమండ్రి ఆసుపత్రుల్లో జరిగిన ఈ ఘటనలపై ఆయన స్పందిస్తూ.. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. వివరాల్లోకి వెళితే, కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)లో తాళ్లరేవు మండలం గడిమొగ గ్రామానికి చెందిన 8 నెలల గర్భిణి మల్లేశ్వరి చికిత్స పొందుతూ మరణించారు. ఆమెకు పాంటాప్రోజోల్ ఇంజెక్షన్ పడదని, హైపర్‌టెన్షన్, డయాబెటిస్ ఉన్నాయని కేస్ షీట్‌లో స్పష్టంగా ఉన్నప్పటికీ, పీజీ వైద్య విద్యార్థిని నవంబర్ 20న అదే ఇంజెక్షన్ ఇచ్చారు. దీంతో అస్వస్థతకు గురైన ఆమెకు ఫిట్స్ వచ్చి, గుండెపోటుతో అదే రోజు రాత్రి ప్రాణాలు కోల్పోయినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. అసిస్టెంట్ ప్రొఫెసర్ పర్యవేక్షణ లోపం కూడా ఈ ఘటనకు కారణంగా తేలింది. అలాగే, రాజమండ్రి ప్రభుత్వాసుపత్రిలోనూ ఇలాంటి నిర్లక్ష్యమే వెలుగుచూసింది. అక్టోబర్ 2025తో గడువు ముగిసిన మందులను నవంబర్ 8న 55 ఏళ్ల రోగికి అక్కడి సిబ్బంది అందజేశారు. వాటిని వాడిన తర్వాత ఆ రోగి ఆరోగ్యం మరింత క్షీణించింది. ఈ రెండు ఘటనలపై తీవ్రంగా స్పందించిన ముఖ్యమంత్రి, సంబంధిత వైద్య సిబ్బందిపై పూర్తిస్థాయి విచారణ జరిపి కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కాకినాడలో మృతి చెందిన గర్భిణీ కుటుంబానికి తక్షణమే సాయం అందించాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని ఆయన స్పష్టం చేశారు.

## సత్యసాయి సిద్ధాంతానికి టెక్నాలజీ జోడింపు...

# 2047 నాటికి భారత్ నంబర్ వన్

- మొదటి పేజి తరువాయి

హృదయపూర్వక అభినందనలు తెలిపారు. విలువల ఆధారిత విద్య, వ్యక్తిత్వ నిర్మాణమే కేంద్రంగా పనిచేస్తున్న సత్యసాయి విద్యాసంస్థ స్నాతకోత్సవంలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని చంద్రబాబు అన్నారు. "భగవాన్ బాబా అందించిన విశిష్ట విద్యా విధానానికి ఇక్కడి విద్యార్థులే ప్రతిరూపాలు. క్రమశిక్షణ, ప్రేమ, సేవ అనేవే విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ భాషలని బాబా చెప్పారు. ఆయన మన కోసం 'సాయి సిద్ధాంతాన్ని' ఇచ్చి వెళ్లారు. ఈ సిద్ధాంతాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలి" అని పిలుపునిచ్చారు. సత్యం, కరుణ, నిజాయతీ వంటి విలువలను ఆచరిస్తూ సమాజ సేవ చేయాలని పట్టభద్రులకు సూచించారు. భారతదేశం సాధిస్తున్న ప్రగతిని వివరిస్తూ, 1991 ఆర్థిక సంస్కరణలు, 1990లలో వచ్చిన సాంకేతిక పురోగతి దేశాన్ని మార్చేశాయని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం 10వ స్థానం నుంచి 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని గుర్తుచేశారు. "2047 నాటికి ప్రపంచంలోనే నంబర్ వన్ దేశంగా అవతరిస్తాం. దీనికోసం కృత్రిమ మేధ (%ూ×%), డేటా సెంటర్లు, క్వాంటం, ఏరోస్పేస్, సెమీకండక్టర్ వంటి భవిష్యత్ రంగాలపై దృష్టి సారిస్తున్నాం" అని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలను వివరిస్తూ, "దేశంలో ఉన్న అన్ని ఫ్యూచర్ టెక్నాలజీలను ఏపీకి తీసుకొస్తున్నాం. సీఐఐ సదస్సు ద్వారా రూ. 13.25 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించాం, దీనివల్ల 16 లక్షల ఉద్యోగాలు రానున్నాయి. గూగుల్ సంస్థ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో రాష్ట్రంలో డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది" అని ప్రకటించారు. "ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త, ఒక కుటుంబం-ఒక ఏఐ టెక్నీషియన్" అనే సిద్ధాంతంతో పనిచేస్తున్నామని, దేశంలో తెలుగు వారిని నంబర్ వన్ గా నిలపాలన్నదే తన ఆకాంక్ష అని స్పష్టం చేశారు. యువతే దేశానికి సంరక్షకులని, ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో విలువలను పాటిస్తూ ముందుకు సాగాలని చంద్రబాబు ఉద్బోధించారు. బాబా స్ఫూర్తితో ఆరోగ్యవంతమైన, సంపన్నమైన, సంతోషకరమైన సమాజాన్ని (హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ) నిర్మించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ వంటి ప్రముఖులు పాల్గొనడం సత్యసాయి బాబా గొప్పతనానికి నిదర్శనమని కొనియాడారు.

# సత్యసాయి సేవలు చిరస్మరణీయం

- మొదటి పేజి తరువాయి

శాంతితో వర్ధిల్లుతుందని అన్నారు. "సత్యసాయి బాబాతో నాకు మంచి అనుబంధం ఉంది. తాగునీటి ప్రాజెక్టుల కోసం అవసరమైతే ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టడానికైనా ఆయన సిద్ధపడ్డారు. ఆయన స్ఫూర్తితో భక్తులు పెద్ద ఎత్తున విరాళాలిచ్చి ఆ ప్రాజెక్టులను పూర్తి చేశారు" అని గుర్తుచేసుకున్నారు. సత్యసాయి ట్రస్ట్ 140 దేశాల్లో 2 వేలకు పైగా శాఖలతో, 7.50 లక్షల మంది వాలంటీర్లతో సేవలందించడం అద్భుతమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'సత్యసాయి ట్రైబల్ ఉమెన్ హెల్త్ కేర్ ప్రోగ్రాం'ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేశ్, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రైతులకు అన్యాయం జరగనివ్వం.. సీఆర్డీఏ మీటింగ్ లో మంత్రి నారాయణ

- మొదటి పేజి తరువాయి

సీఆర్డీఏ సమావేశం లో మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. రాజధాని రైతుల సమస్యల పరిష్కారంపై సీఆర్డీఏ కార్యాలయంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ ల త్రిసభ్య కమిటీ సమావేశమైంది. ఈ సమావేశంలో సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, ముఖ్య అధికారులతో పాటు రైతు జేఏసీ ప్రతినిధులు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులు లేవనెత్తిన పలు అంశాలపై చర్చ జరిగింది. వాటి పరిష్కారం కోసం కమిటీ సమాలోచనలు చేసింది. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వంపై నమ్మకంతో భూములు ఇచ్చిన రైతులకు అన్యాయం జరగదని చెప్పారు. ఏ రైతుకూ ఇబ్బంది లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. కేంద్ర మంత్రి పెమ్మసాని మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం జగన్ కారణంగా అమరావతిలో అభివృద్ధి పనులు ఎక్కడివక్కడే నిలిచిపోయాయని చెప్పారు. రాజధానిలో పెండింగ్ లో ఉన్న జరీబు భూముల సమస్యకు 30 రోజుల్లో పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ కంఠాలు, లంక భూముల సమస్యలనూ పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అసైన్డ్ భూములను అమ్ముకోకుండా జగన్ ప్రభుత్వం అడ్డుకుందన్నారు. రాజధాని ప్రాంతంలోని అసైన్డ్ భూములకు మిగతా అసైన్డ్ భూములకు వ్యత్యాసం ఉందని మంత్రి గుర్తు చేశారు. ఈ సమస్యను మూడు నెలల్లో పరిష్కరిస్తామని చెప్పారు. భూములు ఇచ్చిన రైతుల్లో 90 శాతం మందికి ప్లాట్ల కేటాయింపు పూర్తయిందని, మరో 20 రోజుల్లో డీపీఆర్ సిద్ధం చేస్తామని పేర్కొన్నారు. వచ్చే జూన్ నాటికి రాజధాని గ్రామాల్లో తాగునీరు, డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేస్తామని మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు.

### మా కుటుంబానికి చెందిన ఈ సినిమా

## హాల్ అప్పట్లో పెద్ద పొలిటికల్ సెంటర్

- మొదటి పేజి తరువాయి

ఈ సంఘటన చోటుచేసుకుంది. ఒకప్పుడు రాజకీయాలకు కేంద్రంగా ఉన్న ఆ ప్రదేశంలో అడుగుపెట్టగానే పాత రోజులు గుర్తుకొచ్చాయని ఆయన ఎక్స్ వేదికగా వివరించారు. "నెల్లూరులోని శ్రీనివాసమహల్ అంటేనే మాకు ఒక ఎమోషన్. మా కుటుంబానికి చెందిన ఈ సినిమా హాల్ అప్పట్లో పెద్ద పొలిటికల్ సెంటర్. ఎందరో రాజకీయ ప్రముఖులకు కేరాఫ్ అడ్రస్. కాలక్రమంలో మా కుటుంబం ఆ సినిమాహాలును విక్రయించగా ప్రస్తుతం జైనులు కొనుగోలు చేసి అపార్టుమెంటు నిర్మించారు. ఆ అపార్టుమెంటు ప్రాంగణంలో నిర్మించిన జైన్ మందిరం ప్రారంభోత్సవానికి పెద్దల ఆహ్వానం మేరకు నేను, మా సోదరుడు శ్రీనివాసులు రెడ్డి వెళ్లాం. అక్కడ అడుగుపెట్టగానే పాతరోజులు గుర్తుకొచ్చాయి. శ్రీనివాసమహల్ కేంద్రంగా చేసిన రాజకీయ కార్యకలాపాల జ్ఞాపకాలను నెమరేసుకున్నాం" అని ట్వీట్ చేశారు. ఈ మేరకు సోమిరెడ్డి కొన్ని ఫొటోలను కూడా పంచుకున్నారు.

## గుర్తు లేదు, మర్చిపోయా..

- మొదటి పేజి తరువాయి

ఉన్నట్లు గుర్తించారు పోలీసులు. బ్యాంక్ ఖాతాల వివరాలపైనా కూడా రవి నోర విప్పడం లేదు. రవి అకౌంట్ల చిట్టా ఇవ్వాలని పలు బ్యాంకులకు మెయిల్ చేశారు పోలీసులు. రవి ప్రతీ 20 రోజులకు ఒక దేశానికి వెళ్తున్న రవి..విదేశీ పర్యటనలు అంటే ఇష్టంతోనే వెళ్ళానని చెబుతున్నాడు. యూఎస్బీటీ ద్వారా వచ్చిన డబ్బులను ఎప్పటికప్పుడు ఖర్చు చేసేవాడని తేలింది. రవి విజిట్ చేసిన దేశాల్లో ఉన్న పైరసీ లింకుల గురించి కూపీ లాగుతున్నారు పోలీసులు..పోలీసుల విచారణలో 21 వేలకు పైగా సినిమాలు రవి పైరసీ చేసినట్లు తేలింది. మూడు దేశాల్లో సర్వర్లు ఏర్పాటు చేసి సినిమాలను పైరసీ చేసినట్లు ఒప్పుకున్నారని పోలీసులు తెలిపారు. రవి కేసును ఇప్పటికే సీసీఎస్ పోలీసులు విచారణ జరుపుతున్న సంగతి తెలిసిందే.. ఈ కేసులో ఇవాళ సీఐడీ ఎంట్రీ ఇచ్చింది. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసుల విచారణ జరుపుతున్న సీఐడీ రవి విషయంలోనూ ఆ కోణంలో దర్యాప్తు చేస్తోంది. మరో వైపు ఇదే కేసులో నవంబర్ 21న ఈడీ విచారించింది. రవి బ్యాంక్ ఖాతాల్లో రూ. 20 కోట్లు, క్రిప్టో ద్వారా నెలకు రూ. 15లక్షలు జమ అయినట్లు గుర్తించారు.

## బెంగళూరులో ప్రైవేటు ఫంక్షన్‌లో పక్కపక్కనే జగన్, కేటీఆర్

- మొదటి పేజి తరువాయి

ఏదో చెబుతుండగా జగన్ వేడుకను తిలకిస్తూ విన్నారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. వారిద్దరు కలిసి బయటి నుంచి ఫంక్షన్ హాలులోకి వస్తున్న వీడియోలు కూడా సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి తొమ్మిదిన్నరేళ్లు బీఆర్ఎస్ అధికారంలో కొనసాగింది. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో మొదటి టర్మ్ తెలుగుదేశం, రెండో టర్మ్ వైసీపీ ప్రభుత్వాలు పాలించాయి. ఈ క్రమంలో 2019 నుంచి ఏపీలోని వైసీపీ ప్రభుత్వం, తెలంగాణలోని బీఆర్ఎస్ ప్రభుత్వం మధ్య సత్సంబంధాలు కొనసాగాయనే ప్రచారం జరిగింది. ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీఆర్ఎస్, ఏపీలో వైసీపీ ఓటమి పాలయ్యాయి. ఇటీవల కేసీఆర్ పై, బీఆర్ఎస్ పదేళ్ల పాలనపై జగన్ సానుకూల వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. ఈ రాజకీయ పరిణామాల నేపథ్యంలో వీరిద్దరు ఒక వేడుకలో కలవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

## ఆర్‌వీ నగర్ పిహెచ్సీకి అంబులెన్స్ మంజూరు చేయాలని వైసీపీ నాయకుల డిమాండ్




**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 22:** అల్లూరి జిల్లా గూడెం కొత్తవీధి మండలం ఆర్‌వీ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (పిహెచ్సీ) అంబులెన్స్ లేకపోవడంతో రోగులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర సమయంలో చికిత్స పొందేందుకు సమయానికి ఆసుపత్రికి చేరుకునే పరిస్థితి లేక ప్రాణాలు సైతం ప్రమాదంలో పడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పునరుద్ధరణకు పంపిన అంబులెన్స్ తిరిగి లభ్యం కావడం లేదని, దాని బదులు కొత్త అంబులెన్స్‌ను ఇప్పటికీ మంజూరు చేయకపోవడం బాధాకరమని వైసీపీ నాయకులు అరికట్ల ఆంజనేయులు పేర్కొన్నారు. ఆదివాసీ ప్రాంతం కావడంతో ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన వైఖరిని తీవ్రంగా విమర్శించారు."ఏదైనా పెద్ద ఉపద్రవం జరిగితేనే స్పందించాలనే ధోరణి ఎందుకు? ప్రజాక్షేమం ప్రధానమైతే, అంబులెన్స్‌ను వెంటనే ఆర్‌వీ నగర్ పిహెచ్సీకి మంజూరు చేయాలి," అని ఆయన డిమాండ్ చేశారు.అంబులెన్స్ లేమి కారణంగా చిన్న అనారోగ్య సమస్యలూ పెద్ద ప్రమాదాలుగా మారే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తూ, ఆరోగ్య శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం । అనకాపల్లి। అల్లూరి జిల్లా

## గిరిజన చిన్నారుల నడుమ( పెన్ పవర్) దిన పత్రిక వ్యవస్థాపకులు

# గంట్యాడ . ఆనందరావు జన్మదిన వేడుకలు

## గిరిజన చిన్నారులకు సుమారు 50 మందికి స్కార్ఫులు మంకీ టోపీలు వితరణ.







**పాడేరు, పెన్ పవర్, నవంబర్ 22:**పాడేరు పెన్ పవర్ రిపోర్టర్ సునీల్ కుమార్ మరియు వి బి సి చానల్ రిపోర్టర్ జి.మోహనరావు ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా ఘనంగా జరిగాయి.

సునీల్ కుమార్ మాట్లాడుతూ స్వసక్తితో పైకి ఎదిగిన పెన్ పవర్ వ్యవస్థాపకులు గంట్యాడ ఆనందరావు జన్మదిన వేడుకలను ముల్లు మెట్ట ప్రాథమిక ఆదర్శ పాఠశాల (గిరిజన సంక్షేమం) లో చేయడం చాలా ఆనందంగా ఉందని పెన్ పవర్ వ్యవస్థాపకులు ఆనందరావు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్య ఐశ్వర్యాలతో ఎప్పుడూసంతోషంగా ఉండాలని మనసారా కోరుకున్నారు పిల్లల్ని ఉద్దేశించి మాట్లాడుతూ చలికాలం రావటంతో ఏజెన్సీ అన్ని గ్రామాల్లో చలి తీవ్రత ఎక్కువ ఉందని పిల్లలు అలాగే వృద్ధులు వాళ్లు వీలైనంత ఎక్కువసేపు ఇంట్లో ఉండాలని సూచించారు కాచిన నీరు తాగమని సలహాలు సూచనలు చేశారు ఆనందరావు జన్మదినం సందర్భంగా ఏర్పాటుచేసిన మిఠాయిలను పంచి ఆడపిల్లలకు స్కార్ఫులను మగ పిల్లలకు మంకీ టోపీలను వితరణ చేయడం జరిగిందని తెలిపారు . ఆనందరావు పుట్టినరోజు సందర్భంగా పంచిన మాస్కులు మంకీ క్యాప్ లను చూసి గిరిజన పిల్లల్లో ఆనందంతో స్కూలు ఆవరణ అంతా ఆనందరావు సార్ థాంక్యూ సార్ పిల్లలు అరుపులతో మారుమోగింది.ఈ కార్యక్రమంలో ముల్లుమేట్ట ప్రధాన ఉపాధ్యాయులు మోరి. బానుమూర్తి , ప్రాథమిక పాఠశాల చైర్మన్ పైడి సంధ్య సునీల్ కుమార్ ,మోహన్ రావు పిల్లలు పాల్గొన్నారు.


## సర్పంచ్ ఎన్నికలకు అంచనాల మధ్య ఆశావాహులు-

# ఆసక్తికర ప్రయత్నాలు!





**(స్టాఫ్ రిపోర్టర్ మాదిరి చంటిబాబు)గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 22:**అల్లూరి సీతారామరాజు జిల్లా,గూడెం కొత్త వీధి మండలంలో రానున్న స్థానిక సంస్థల (పంచాయతీ) ఎన్నికల మద్దతు కోసం మండలంలో ఆశావాహులు ఇప్పటికే కసరత్తు ప్రారంభించారు. జనసేన, తెలుగుదేశం, బిజెపి కూటమిగా ఉన్నప్పటికీ, సర్పంచ్ స్థానానికి పోటీ చేయడానికి అనేక మంది ప్రయత్నాలు చేస్తున్నారు.వైసిపి నుండి కూడా ఆశవాహుల సంఖ్య అధికమే.ఓటర్లను ఆకర్షించేందుకు చాప కింద నీరులా విస్తృత ప్రయత్నాలు జరుగుతున్నాయి.మండల కేంద్రం గూడెం కొత్త వీధి పంచాయతీ నుండి సర్పంచ్ స్థానానికి సుమారు 10 మంది ఆశావాహులు సిద్ధంగా ఉన్నారు. రింతాడ పంచాయతీ నుంచి కూటమి నుండి 8 మంది, వైసీపీ నుండి 6 మంది, పెదవలస పంచాయతీ నుంచి కూడా అనేక మంది కూటమి ఆశావాహులు పోటీ చేయడానికి ఎదురుచూస్తున్నారు. జర్రెల పంచాయతీ నుంచి సర్పంచ్ పోటీకి కూటమి నుండి 4 మంది ఆసక్తి చూపుతున్నారు, అలాగే వైసీపీ నుంచి కూడా అనేక మంది పోటీ ప్రయత్నంలో ఉన్నారు.దామనపల్లి పంచాయతీలో ప్రస్తుత సర్పంచ్ మళ్లీ సర్పంచ్‌గా పోటీ చేయడానికి సన్నద్ధమవుతున్నారని విశ్వసనీయ సమాచారం ఉంది. ఈ తరహా పరిస్థితులు వివిధ పంచాయతీల్లో కూడా కనిపిస్తున్నాయి, ముఖ్యంగా పార్టీ గుర్తులు సర్పంచ్ ఎన్నికలకు వాడారు కాబట్టి , ఎక్కువ మంది ఆశావాహులు స్వతహాగా పోటీ చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ప్రతి పంచాయతీ నుండి సర్పంచులుగా పోటీ చేయించడానికి కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే అభ్యర్థులను తయారుచేస్తుంది.కూటమి, వైసీపీ మరియు కాంగ్రెస్ పార్టీలు ఏ అభ్యర్థులకు సీట్లు కేటాయిస్తాయో, ప్రజలు ఎవరికీ పట్టం కడతారో చూడాలి.చాలామంది సిట్టింగ్ సర్పంచులు మళ్లీ పోటీ చేయటానికి ఆసక్తి వ్యక్తపరుస్తున్నట్లు తెలుస్తుంది. గూడెం కొత్త వీధి మండలంలో పంచాయతీ ఎన్నికల ప్రతీస్థితి విస్తృత రాజకీయ పోటీల హంగామాగా మారుతోంది.





## టీచర్ జోష్నా భాయ్ మృతి పట్ల హొం మంత్రి అనిత సంతాపం

**టీచర్ మృతుపై పూర్తి పై దర్యాప్తు చేయిస్తాం**



**పాయకరావుపేట, పెన్ పవర్, నవంబర్ 23:** అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం రాజానగరం పాఠశాలలో జరిగిన దురదృష్టకర ప్రమాదంలో మృతి చెందిన టీచర్ జోష్నా భాయ్ పార్థివ దేహానికి,తునిలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పూలమాలలు అర్పించి నివాళులు తెలిపారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, ఇది అత్యంత బాధాకరమైన సంఘటన అని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే అధికారులు స్పందించారని, స్థానిక నాయకులు జోష్నా భాయ్ ను హుటాహుటిన ఆసుపత్రికి తరలించినప్పటికీ ప్రాణాలు నిలువలేదని తెలిపారు.

జోష్నా భాయ్ చాలా మంచి టీచర్ అని, ఆమెను కోల్పోవడం గ్రామస్తులకు తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని మంత్రి అన్నారు. టీచర్ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పిల్లల చదువుల బాధ్యత ప్రభుత్వానిదే అని వెల్లడించారు. ఈ ఘటనపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూడా ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. కష్ట సమయంలో కుటుంబానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ఆమె కోరారు. జోష్నా భాయ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించిన మంత్రి, ప్రమాదంపై పూర్తి స్థాయి దర్యాప్తు జరపాలని అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పాఠశాలల్లో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చెంచలపు పద్దు, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇరుపక్షాల పరస్పర అవగాహనతో మెగా లోక్ అదాలత్

- న్యాయమూర్తి భరణి
- డిసెంబర్ 13 న కేసులను ముగించుకునే సువర్ణావకాశం



**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 22 :-** ప్రజలు కోర్టుల చుట్టూ వాయిదాల కోసం తిరుగుతూ ఇబ్బందులు పడకుండా డిసెంబర్ 13న చింతపల్లి కోర్టు ఆవరణలో నిర్వహించ నున్నట్లు చింతపల్లి ప్రథమ శ్రేణి జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ భరణి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ , ఇరు పక్షాల పరస్పర అవగాహనతో కేసులను వేగంగాపరిష్కరించు కునేందుకు లోక్ అదాలత్ ఒక అద్భుత వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. భూవివాదాలు, ఆస్తి విభజన, భార్యాభర్తల తగాదాలు, గృహహింస సంబంధిత కేసులు, బైక్/రోడ్ యాక్సిడెంట్ క్లెయిమ్‌లు, బకాయిలు, విద్యుత్ బిల్లింగ్ సమస్యలు వంటి అనేక వివాదాలు లోక్ అదాలత్‌లో పరిష్కారయోగ్యమని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా పారా లీగల్ వలంటీర్లు పనసల చిట్టిబాబు, కావడం కృష్ణలకు న్యాయ సేవాధికారి చేతుల మీదుగా గుర్తింపు కార్డులు అందజేశారు.

పారా లీగల్ వలంటీర్లు మాట్లాడుతూ ప్రభుత్వానికి మరియు ప్రజలకు వారధులుగా పనిచేస్తామని, లోక్ అదాలత్ సమాచారం గ్రామాలు-మండలాల్లో ప్రతి ఇంటికి చేరేలా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికల అభ్యర్థుల ఎంపిక



**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 22:-**చింతపల్లి మండలం మరియు జి కె వీధి మండలాల సర్పంచ్ అభ్యర్థులను ఎంపికకాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు వంతల సుబ్బారావు,మాజీ ఎంపీపీ వంతల బాబూరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాంగి శ్రీను బాబు

అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు మాజీ జిల్లా అధ్యక్షులు వంతల సుబ్బారావు మాట్లాడుతూ గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేయడానికి సర్పంచ్ అభ్యర్థుల కోసం వెత్తుకొనే పరిస్థితి ఉండేది కానీ ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేయడానికి ఒక్క పంచాయతీ నుండి ఇద్దరు ముగ్గురు అభ్యర్థులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో బలోపేతం జరిగిందని ఆనందం వ్యక్తం చేసారు, ఈ క్రమంలో ఆశ వాహులను సరి చేయాల్సిన అవసరం ఉందని..కలసి కట్టుగా పోటీ చేయాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సలహా సూచనలు ఇచ్చారు మాజీ ఎంపీపీ వంతల బాబూరావు మాట్లాడుతూ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి డిల్లీ స్థాయిలో రాహుల్ గాంధీ గిఫ్ట్ ఇవ్వాలని కోరారు

ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు జి కె వీధి మండల అధ్యక్షులు కిల్లో చిరంజీవి,మఱ్ఱి గురుమూర్తి, మొట్టడం బాలరాజు, గెమ్మెలి బొజ్జన,మఱ్ఱి రాంబాబు, కొర్ర జగన్, విద్య కమిటీ చైర్మన్ ఆనంద్ పౌల్, పాంగి రామకృష్ణ, పాంగి అప్పారావు, వంతల సత్యనారాయణ,గుంటరాజు ,మఱ్ఱి రాంబాబు, పాంగి పాల్సు, వంతల శ్రీనివాస్, పాంగి చిన్నారావు, గెమ్మెలి కృష్ణ, ముప్పల జోగిరాజు మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున వచ్చారు

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్.

### ప్రజా దర్బార్ నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, తోయక జగదీశ్వరి.

**గుమ్మలక్ష్మీపురం నవంబర్,22. పెన్ పవర్.**ప్రజల కోసమే ప్రజా దర్బార్,కూటమి ప్రభుత్వం వచ్చి ఇప్పటికే ఏడాదిన్నర వ్యవధి దాటి ప్రజాదర్బార్ కార్యక్రమంలో నియోజకవర్గంలోఉన్న ఎన్నో సమస్యలు పరిష్కరించబడ్డాయని కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి శనివారం నాడు టిడిపి క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి ఈ సందర్భంగా ఆమె అన్నారు.ఈ మేరకు ఆమె మాట్లాడుతూ.ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని,5 మండలాల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి తమ సమస్యలను తెలియజేశారని.భూ సమస్యలు పరిష్కరించాలని,ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు చేసి తమను ఆదుకోవాలని,రోడ్లు,మంచినీటి సౌకర్యం కల్పించాలని వినతులు అందించారని ఎమ్మెల్యే అన్నారు.ప్రతి సమస్యను పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## బీజేపీ సీనియర్ నేత దుక్కేరి జ్ఞానేశ్వర రావు విగ్రహానికి కూడ కృష్ణ రావు నివాళి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 22:** అల్లూరి సీతారామరాజు జిల్లా,గూడెం కొత్త వీధి మండలం దామనపల్లి పంచాయతీ సిగినపల్లి రాంనగర్ కాలనీలో బీజేపీ సీనియర్ నాయకుడు దివంగత దుక్కేరి జ్ఞానేశ్వర రావు యొక్క విగ్రహానికి ఆంధ్ర ప్రదేశ్ ట్రైకార్ డైరెక్టర్ కూడ కృష్ణ రావు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూడ కృష్ణ రావు మాట్లాడుతూ“గిరిజన ప్రాంతాల్లో బీజేపీ బలోపేతానికి అపూర్వమైన సేవలు అందించిన స్వర్గీయ కురుసా బొజ్జయ్య, స్వర్గీయ లోకుల గాంధీ, అలాగే దుక్కేరి జ్ఞానేశ్వర రావు యొక్క కృషి చిరస్మరణీయం. గిరిజన అభివృద్ధి కోసం వీరందరి ఆశయాలు నేటికీ మార్గదర్శకాలుగా నిలుస్తున్నాయి,” అని పేర్కొన్నారు.అలాగే భవిష్యత్తులో గిరిజనుల అభ్యున్నతి, సంక్షేమం కోసం మరియు పార్టీ విస్తరణ దిశగా మరింత శక్తివంతమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కేంద్ర కాఫీ బోర్డు మెంబర్ జైతి ప్రభాకర్ రావు, బీజేపీ జిల్లా ఐటీ కన్వీనర్ పంద ఈశ్వర్ రావు, సీనియర్ నాయకులు వసుపరి శ్రీనివాస్, బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు అరిమెల రాజు, సొసైటీ డైరెక్టర్ రీమల చందర్ రావు, పోటుకూరి శ్రీను, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రేమ,శాంతి సందేశాలతో సత్యసాయి జయంతి



**కేజిహెచ్‌లో 700 మందికి అన్నప్రసాదం**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 22 :**ప్రేమ, శాంతి, మానవ సేవ అనే మహోన్నత సందేశాలను ప్రపంచానికి చాటి చూపిన భగ వాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతి మహోత్సవాన్ని పురస్కరించుకొని, కింగ్ జార్జ్ హాస్పిటల్‌లో (కేజిహెచ్) సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నగరంలోని చినవాల్తేరు పట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం హాస్పిటల్ ప్రాంగణంలో సుభోజనం అన్నదాన కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ. వాణి మాట్లాడుతూ, భగవాన్ శ్రీ సత్యసాయిబాబా ప్రపంచానికి ప్రేమ, శాంతి, కరుణను బోధించిన విశ్వగురువని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గం ఆనందభరితమైన, ప్రశాంతమైన జీవనానికి దారి చూపుతుందని ఆమె అన్నారు. అనంతరం సుమారు 700 మంది పేషెంట్లు, వారి సహాయకులకు అన్నప్రసాదం అందించారు.

పట్టా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పట్టా రమేష్ బాబు మాట్లాడుతూ, స్వామి ఆశీస్సు లతో మేము సేవా కార్యక్రమాలను కొనసాగిస్తు న్నాం. మానవ సేవే మాధవ సేవ అనే స్వామి సందేశాన్ని ఆచరణలో పెట్టడానికి మా ఫౌండేష న్ గత 20 సంవత్సరాలుగా ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది అని తెలిపారు. లవ్ ఆల్ సర్వ్ ఆల్’, హెల్ప్ ఎవర్ హర్ట్ నెవర్’ అన్న బాబా సూక్తులు తమ సంస్థకు ప్రేరణ అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కేజిహెచ్ ఆర్ఎంఓ డాక్టర్ బంగారయ్య, ఫౌండేషన్ సభ్యులు బొడ్డేడ వెంకటలక్ష్మి, ఆర్. భారతి భాస్కర్, దొడ్డి రమేష్, జి. దేముడు బాబు, పెంటకోట శ్రీదేవి, శ్రీలక్ష్మి, డి. శ్యామల, అలీ, భీశెట్టి వెంకట్, పీతల తాతారావు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరూ గృహాల కొరకు జియోట్యాగింగ్ చేయించుకోవాలి

### జనసేన నాయకుడు గబులంగి గణేష్

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,నవంబర్ 22:**హౌసింగ్ పథకాలకు అర్హత కలిగిన ప్రతి గృహ యజమానులు తమ గృహాలకు జియోట్యాగింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలని జనసేన నాయకుడు గబులంగి గణేష్ తెలిపారు. రింతాడ పంచాయతీ–2లో ఇంజనీరింగ్ అసిస్టెంట్ గడుతూరి సత్యనారాయణతో కలిసి ప్రజలకు అవగాహన కల్పించిన సందర్భంగా ఈ సూచనలు చేశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల అమల్లో పారదర్శకత పెంచడం, అర్హులైన లబ్ధిదారులను ఖచ్చితంగా గుర్తించడం, రికార్డులను సక్రమంగా నిర్వహించడం కోసం జియోట్యాగింగ్ అత్యంత అవసరమని వారు స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సచివాలయ సిబ్బంది గృహాలను సందర్శిస్తూ భౌగోళిక రేఖాంశ%–%అక్షాంశాలతో పాటు గృహ యజమానుల వివరాలు, ఫోటోలు సేకరిస్తూ జియోట్యాగింగ్ ప్రక్రియను చేపట్టుతున్నారని వివరించారు. ఈ ప్రక్రియ వలన నిజమైన లబ్ధిదారులు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను ఆలస్యం లేకుండా పొందగలరని గబులంగి గణేష్ తెలిపారు.అందరూ ఈ నెల 30వ తేదీలోపు తమ గృహాలకు జియోట్యాగింగ్ చేయించుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## కార్మికుల హక్కులను హరించే లేబర్ కోడ్ లను రద్దు చేయాలి-సిఐటియు డిమాండ్




**నర్సీపట్నం, నవంబర్ 22:**నర్సీపట్నం పాత మున్సిపల్ కార్యాలయం వద్ద శుక్రవారం నాడు ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన లేబర్ కోడ్లను నోటిఫై చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఈ నిరసన జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన సీఐటీయూ జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను హరిస్తూ కార్పొరేట్ ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటోందని ఆరోపించారు. కార్మిక వర్గం ఎన్నో సంవత్సరాల పోరాటాల ద్వారా సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేసే విధంగా లేబర్ కోడ్లను రూపొందించారని ఆయన విమర్శించారు. బీహార్ ఎన్నికల అనంతరం ఈ కోడ్లు నోటిఫై కావడం ప్రభుత్వం కుట్రపూరిత వైఖరికి నిదర్శనమని రాజు మండిపడ్డారు. లేబర్ కోడ్లను రద్దు చేయించేందుకు భవిష్యత్తులో మరింత తీవ్రమైన పోరాటానికి సిద్ధం కావాల్సిన అవసరం ఉందని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఈరెల్లి చిరంజీవి, మున్సిపల్ యూనియన్ నేతలు రమణ, కోటి తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోండి

### ఏపీ ఈపీ డీ సీఎల్ సూపర్ డెంట్ ఇంజనీర్ జి .ఎన్ .ప్రసాద్.



**పాడేరు, పెన్ పవర్, నవంబర్ 22:**సోలార్ విద్యుత్ ద్వారా రాష్ట్ర పర్యావరణాన్ని కాపాడుదామని ప్రతి ఒక్కరూ రాయితీతో ఇంటిపై సోలార్ గ్రూప్ టాప్ నిర్మించుకోవాలని ఏపీ ఈపీడీసీఎల్ ఇంజనీర్ జీవన్ ప్రసాద్ కోరారు. ఒక్కసారి పెట్టుబడితో 20 ఏళ్ల వరకు వినియోగదారుడు ఇంటికి అవసరమైన విద్యుత్తు వినియోగించుకోవచ్చు అన్నారు. శనివారం పాడేరు లో సోలార్ రుప్ టాప్ పై ఉద్యోగులు అవగాహన ర్యాలీ పాడేరు సెక్షన్ ఆఫీసు నుండి పాడేరు పాత బస్టాండ్ కింద బజారు ఎంపీడీవో ఆఫీస్ మీదుగా సినిమాలు సెంటర్ ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పి.వేణుగోపాల్ ఈఈ శ్యామలరావు ఏవో , ఎల్. చినబాబు పాత్రుడు ఈ ఈ టీ, ఎం. వెంకట రమణ ఏ ఈ, ఎం వి. రమణ, జి. మడుగులు ఏ ఈ సిహెచ్. త్రిమూర్తులు, లైన్ ఇన్స్పెక్టర్లు జే. అప్పలరాజు, సిహెచ్ కొండలరావు, డి శ్రీనివాసరావు, పి .సంజీవరావు, బి సోమేశ్వరరావు, పి సింహాచలం, మిగిలిన విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# నక్కపల్లి లో త్వరలో హాకీ అకాడమీ ఏర్పాటుకు కృషి

## ఆంధ్రప్రదేశ్ 69వ అంతర జిల్లాల స్కూల్ గేమ్స్ ప్రారంభించిన హెూం మంత్రి అనిత





**పాయకరావుపేట, పెన్ పవర్, నవంబర్ 23** నక్కపల్లిలో అండర్-19 రాష్ట్ర స్థాయి బాలబాలికల హాకీ చాంపియన్‌షిప్ పోటీలను రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ప్రారంభించారు. ఈ పోటీలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి విద్యార్థులు హాజరయ్యారు. మూడు రోజులపాటు బాల, బాలికల జట్ల మధ్య ఆసక్తికర పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.
ముందుగా హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం మంత్రి అనిత విద్యార్థులను పరిచయం చేసుకుని వారి గౌరవ వందనం స్వీకరించారు. విద్యార్థుల ఆకర్షణీయ నృత్యాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా
హెూం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ఆటలు జీవితంలో ఒక ముఖ్య భాగమని మంత్రి అనిత పేర్కొన్నారు. పోటీ ప్రపంచంలో కొంతమంది తల్లిదండ్రులు పిల్లలపై ఒత్తిడి పెడతున్నారని, మార్కులు ముఖ్యంకాదని, క్రీడలు ముఖ్యం అని ఆమె స్పష్టం చేశారు. ఉమెన్ క్రికెట్‌కు పెరుగుతున్న గుర్తింపును ప్రశంసిస్తూ, బాలికలకు క్రికెటర్ చరణ్ శ్రీ ఆదర్శమని పేర్కొన్నారు. నక్కపల్లిలోనే 40%-%50 మంది హాకీ క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించడం గర్వకారణమని తెలిపారు.
పాఠశాల స్థాయిలోనే క్రీడలను ప్రోత్సహించడంలో మంత్రి నారా లోకేష్ తీసుకుంటున్న చర్యలను ఆమె అభినందించారు. ఆటల్లో గెలుపు%-%ఓటములు సహజమని, క్రీడల్లో పాల్గొనే ప్రతీ ఒక్కరూ విజేతలే అని అన్నారు. ఎన్. సి. సి, ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. మానసిక ఒత్తిడితో ఆత్మహత్యలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు క్రీడల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. త్వరలో నక్కపల్లిలో హాకీ అకాడమీ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రకటించారు. వాట్సాప్ బాడీ ఈ కార్యక్రమంలో క్రీడాకారులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పనే ప్రభుత్వం లక్ష్యం



**గాజువాక :పెన్ పవర్ ,నవంబర్ 22** మహా విశాఖ నగర పాలక సంస్థ 66 వార్డులో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అభివృద్ధి, సంక్షేమం సమపాలుగా ప్రజలకి అందిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం, గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన ఎన్నో ఏళ్లుగా శిధిల వ్యవస్థలో ఉన్న రోడ్లు కాలువలు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు , గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు చొరవతో జరుగుతున్న పనుల్ని 66వ అధ్యక్షుడు గోమాడ వాసు, బూత్ కన్వీనర్ నియోజవర్గ ఐ టి డి సభ్యుడు పెంటకోట పవన్ కుమార్, సీనియర్ తెలుగుదేశం నాయకులు వార్డు ట్రెజరర్, లక్ష్మణరావు, 66వ వార్డు మైనారిటీ అధ్యక్షుడు మొహమ్మద్ భాష తదితరులు వార్డులోజరుగుతున్న అన్ని పనులు పరిశీలించారు ,సంవత్సరన్నర కాలంలో వార్డులో 10 కోట్ల రూపాయలు పైగా అభివృద్ధిలో భాగంగా పనిచేస్తున్న, ఇంకా వార్డులో ఇంకా ఉన్న బ్యాలెన్స్ వర్కులు కూడా పూర్తి చేస్తామని తెలియజేశారు.

# తర్లగూడలో ఎంపీటీసీ నిధులతో పాఠశాలభవన నిర్మాణం

* మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షురాలు సీరగం భాగ్యవతి.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 22.** మండలంలో గల మారుమూల వనుగుమ్మ పంచాయతీ, తర్లగూడ గ్రామంలో మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షురాలు సిరగం భాగ్యవతి ఎంపిటిసి నిధులు రెండు లక్షల రూపాయలతో పాఠశాల భవన నిర్మాణం చేపట్టారు. శనివారం తర్లగూడ పాఠశాల నూతన భవనమును మండల విద్యాశాఖ అధికారులు కోడా కృష్ణమూర్తి, త్రినాథ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ భాగ్యవతి మాట్లాడుతూ.. గత ఏడాది గ్రామ సమస్యలపై సందర్శించిన సమయంలో తర్లగూడ గ్రామంలో పాఠశాలలో మొత్తం 14 మంది పిల్లలకు టార్పాలిన్ ను పైకప్పుగా చేసుకున్న షెడ్డులో విద్యా బోధన కొనసాగిస్తుండేదని, పిల్లల పరిస్థితిని గమనించి గతంలో ఎంపీడీవోగా పని చేసిన కిరణ్ కుమార్ దృష్టికి విషయం తెలియ జేశామన్నారు. అదే కాకుండా ప్రజాప్రతినిధులు, అధికారులతో సమన్వయం చేసుకొని నాడు గ్రామస్తులకు ఇచ్చిన మాట ప్రకారం ఎంపిటిసి నిధులతో పాఠశాల భవన నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. తదనంతరం విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ.. పాఠశాల భవన నిర్మాణానికి నిధులు కేటాయించిన వైస్ ఎంపీపీని అభినందించారు. పాఠశాల భవన ప్రారంభోత్సవంలో వైస్ ఎంపీపీ భాగ్యవతిను, మండల విద్యాశాఖ అధికారులను పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు దుశాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాయత్రి, విద్య కమిటీ చైర్మన్ ధన్య, ఉప సర్పంచ్ సీతారాం, వార్డు మెంబర్ నీల, వైసిపి పంచాయతీ అధ్యక్షుడు రాజేంద్ర, నీలకంఠం, గ్రామస్తులు సుబ్బారావు, పిత్ బాస్, దేవా, మల్లేశ్వరరావు, పరశు రాం, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రేమ,శాంతి సందేశాలతో సత్యసాయి జయంతి

## కేజిహెచ్‌లో 700 మందికి అన్నప్రసాదం





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 22** :ప్రేమ, శాంతి, మానవ సేవ అనే మహెూన్నత సందేశాలను ప్రపంచానికి చాటి చూపిన భగ వాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతి మహెూత్సవాన్ని పురస్కరించుకొని, కింగ్ జార్జ్ హాస్పిటల్‌లో (కేజిహెచ్) సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నగరంలోని చినవాల్తేరు పట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం హాస్పిటల్ ప్రాంగణంలో సుభోజనం అన్నదాన కార్యక్రమం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ. వాణి మాట్లాడుతూ, భగవాన్ శ్రీ సత్యసాయిబాబా ప్రపంచానికి ప్రేమ, శాంతి, కరుణను బోధించిన విశ్వగురువని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గం ఆనందభరితమైన, ప్రశాంతమైన జీవనానికి దారి చూపుతుందని ఆమె అన్నారు. అనంతరం సుమారు 700 మంది పేషెంట్లు, వారి సహాయకులకు అన్నప్రసాదం అందించారు.
పట్టా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పట్టా రమేష్ బాబు మాట్లాడుతూ, స్వామి ఆశీస్సు లతో మేము సేవా కార్యక్రమాలను కొనసాగిస్తు న్నాం. మానవ సేవే మాధవ సేవ అనే స్వామి సందేశాన్ని ఆచరణలో పెట్టడానికి మా ఫౌండేష న్ గత 20 సంవత్సరాలుగా ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది అని తెలిపారు. లవ్ ఆల్ సర్వ్ ఆల్', హెల్ప్ ఎవర్ హర్ట్ నెవర్' అన్న బాబా సూక్తులు తమ సంస్థకు ప్రేరణ అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కేజిహెచ్ ఆర్ఎంఓ డాక్టర్ బంగారయ్య, ఫౌండేషన్ సభ్యులు బొడ్డేడ వెంకటలక్ష్మి, ఆర్. భారతి భాస్కర్, దొడ్డి రమేష్, జి. దేముడు బాబు, పెంటకోట శ్రీదేవి, శ్రీలక్ష్మి, డి. శ్యామల, అలీ, భీశెట్టి వెంకట్, పీతల తాతారావు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన సిరి వినాయక ఆలయ వార్షికోత్సవాలు



**అల్లిపురం పెన్ పవర్ నవంబర్ 22** నేరెళ్ల కోనేరు సమీపంలోని ఉన్న శ్రీ సిరి వినాయక ఆలయ 23వ వార్షికోత్సవాలు శనివారం వేకువజాము నుంచి వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్బంగా ఆలయ అర్చకులు కొడుకుల కామేశ్వరరావు స్వామి వారికి ప్రత్యేక పూజలతో పాటు, పంచామృతాభిషేకం నిర్వహించారు. స్థానిక మహిళలు పెద్ద సంఖ్య లో బిందెలతో నీళ్లు తీసుకువచ్చి సిరి వినాయకునికి జలాభిషేకం చేశారు. అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం సిరి వినాయకుని అల్లిపురం తిరువీధుల్లో ఘనంగా ఊరేగించారు. ఇందులో భాగంగా శ్రీ సిరి వినాయక బృందం చేసిన కోలాట నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని సిరి వినాయకుని నామస్మరణ చేయడంతో తిరువీధులు మార్మోగాయి. శ్రీ సిరి వినాయక ఆలయ అభివృద్ధి సంఘం అధ్యక్షుడు కె.రమేష్ మాట్లాడుతూ 23 వ తేది ఉదయం 9 గంటల నుంచి గణపతి హెూమం జరుగుతుందన్నారు. 24 వ తేది ఉదయం 9 గంటల నుంచి కుంకుమార్చన, సాయంత్రం 7 గంటల నుంచి సహస్ర దీపారాధన కార్యక్రమం జరుగుతుందన్నారు. 25వ తేది ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, ప్రసాద వితరణ ఉంటుందన్నారు. 26 వ తేదీ ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సమారాధనతో వార్షికోత్సవాలు ముగుస్తాయని తెలిపారు.

# రింతాడ గ్రామంలో గ్రామకంఠ భూములకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 22:** గూడెం కొత్తవీధి మండలంలోని రింతాడ గ్రామంలో ఉన్న గ్రామకంఠ భూములు అక్రమ ఆక్రమణలకు గురవుతున్నాయని గ్రామస్తుల ఫిర్యాదులపై అధికారులు స్పందించారు. గ్రామ కంఠం కింద ఉన్న సర్వే నం. 78-1లోని మొత్తం 4.32 సెంట్ల భూమిని శనివారం మండల సర్వేయర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు సర్వే చేసి, హద్దులు స్పష్టంగా గుర్తించారు.ఇందులో ఖాళీగా ఉన్న ప్రాంతాలను ప్రభుత్వం రక్షణలో ఉండేలా చర్యలు తీసుకుంటూ, గ్రామకంఠ భూమిని ఆక్రమించే వారికి శిక్షాజరిమానాలు విధించబడతాయని స్పష్టం చేస్తూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. గ్రామకంఠ భూములను కాపాడుకోవడం ప్రతి గ్రామస్థుడి బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి, మండల ఆర్ఐ బాలమజ్జి, మండల సర్వేయర్ శ్రీను, గ్రామ సచివాలయ సర్వేయర్లు, వీఆర్వో కృష్ణారావు, ఉప సర్పంచ్ మడపల సోమేశ్ కుమార్, పిసా కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఉచిత కళ్లద్దాల పంపిణీ శుభారంభం

ప్రజా సేవకు అంకితభావం అవసరం: ఎమ్మెల్యే వంశీకృష్ణ





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 22 :**
32వ వార్డులో కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కళ్లద్దాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కందుల నాగరాజు నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు, జన సేన పార్టీ విశాఖపట్నం నగర అధ్యక్షులు వంశీ కృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పలువురికి తమ చేతుల మీదుగా ఉచిత కళ్లద్దాలు అందజేశారు. అనంతరం మాట్లాడిన ఆయన, ప్రజా సేవను ధ్యేయంగా తీసుకుని నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నాగరాజు సేవాభావం అభినందనీయం. ఇటువంటి మరిన్ని కార్యక్రమాలు చేపట్టి మరింత ఉన్నత స్థానం చేరుకోవాలి అన్నారు.
ఈ కార్యక్రమంలో స్టేట్ డైరెక్టర్ తెలుగు లక్ష్మీ, టిడిపి, బీజేపీ జనసేన నాయకులు, వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా స్వచ్ఛంద్రా -స్వర్ణాంధ్ర కార్యక్రమం





**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 22 :** జీవీఎంసీ 89వ వార్డు, సచివాలయం పరిధిలోని ఎల్లపువాని పాలెం అంగన్వాడీ కేంద్రంలో శాస ప్రోగ్రామ్‌లో భాగంగా స్వచ్ఛంద్రా–స్వర్ణాంధ్ర కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 89వ వార్డు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ దాడి వెంకట రమేష్, జోనల్ కమిషనర్ శంకరరావు, ఎస్ఎస్–8 అధికారి కె.వి. రమణ, వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ రామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
ఈ కార్యక్రమంలో మహిళలకు పోషణ, ఆరోగ్య పరిరక్షణ, శిశు సంరక్షణపై అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించారు. మహిళల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని కార్పొరేటర్ వెంకట రమేష్ అన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వెంకట రమేష్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, ఆరు నెలల బిడ్డలకు తల్లులు తీసుకోవాల్సిన ఆహారపు శైలిపై మహిళలకు విలువైన సూచనలు అందించారు. గర్భిణీలు నిరంతరం పౌష్టికాహారం తీసుకోవడం తప్పనిసరని తెలిపారు. తల్లి ఆరోగ్యం బాగుంటేనే శిశువు ఆరోగ్యంగా జన్మిస్తాడని గుర్తుచేశారు.
డాక్టర్లు, ఏఎన్ఎంలు సూచించిన విధానాలను ఖచ్చితంగా పాటించాలని మహిళలకు విజ్ఞప్తి చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందిస్తున్న గుడ్లు, పాలు, చిక్కీలు, రాగి (తింటూ), పోషకాహార ప్యాక్స్ వంటి వస్తువులను సమయానికి సక్రమంగా తీసుకుంటూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. గర్భిణీలకు అవసరమైన పోషక విలువల గురించి వివరించారు. శుభ్రత, శానిటేషన్, ఆరోగ్య పరీక్షల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. చిన్నారుల పోషణ, అంగన్వాడీ సేవల వినియోగంపై సూచనలు అందించారు. మహిళలు మంచి సంఖ్యలో పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ స్వచ్ఛంద్రా–%స్వర్ణాంధ్ర కార్యక్రమం ద్వారా గర్భిణీ స్త్రీలు, శిశువుల తల్లుల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# జీవీఎంసీ హెల్త్ అసిస్టెంట్ పోస్టుల భర్తీపై ఉద్యోగుల ఆందోళనలు!





## 12 ఏళ్లుగా ప్రమోషన్లు లేక నిలిచిపోయిన కెరీర్ ప్రగతి

**విశాఖపట్నం, పెన్ పవర్, నవంబర్ 22 :** గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) లో హెల్త్ విభాగంలో ప్రమోషన్ల సమస్య మరింత ముదిరింది. సానిటరీ ఇన్స్పెక్టర్‌గా ఎదగాలంటే ముందుగా హెల్త్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ తప్పనిసరి. అయితే గత 12 సంవత్సరాలుగా ఈ పోస్టులను భర్తీ చేయకపోవడంతో క్లాస్–%×××%, క్లాస్–%×ఎ% ఉద్యోగుల కెరీర్ వృద్ధి పూర్తిగా నిలిచిపోయిన పరిస్థితి నెలకొంది.
జీవీఎంసీ పరిధిలో మొత్తం 42 హెల్త్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నా, 2013 నుంచి ఇప్పటివరకు ఒక్క నియామకం లేదా ప్రమోషన్ కూడా జరగలేదు. దీనివల్ల సుదీర్ఘకాలంగా విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు తమ సేవా కాలం ఆధారంగా పొందాల్సిన సీనియారిటీ గుర్తింపు, ప్రమోషన్లు, సేవా లాభాలు కోల్పోతున్నారని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**ఉద్యోగుల ఆరోపణ ప్రకారం..**
గత కొంత కాలంగా ఔట్సోర్సింగ్ స్టాఫ్, ఎంటిఎస్ ఉద్యోగులు, సానిటరీ సెక్రటరీలు వంటి తాత్కాలిక సిబ్బందికి హెల్త్ అసిస్టెంట్ ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించడం వల్లే రెగ్యులర్ పోస్టులు ఖాళీగా ఉంచుతున్నట్లు తెలుస్తోంది. ఈ విధానంతో పర్మనెంట్ ఉద్యోగుల హక్కులు నష్టపోతున్నాయి, సర్వీస్ ఇంక్రిమెంట్లు, ప్రమోషన్ అవకాశాలు, రిటైర్మెంట్ సమయంలో లభించే పెన్షన్, గ్రాట్యుటీపై ప్రతికూల ప్రభావం పడుతుందన్న ఆందోళన ఉద్యోగుల్లో నెలకొంది.

**ఉద్యోగులు చెబుతున్నదేమంటే..**
గత 12 సంవత్సరాలుగా హెల్త్ అసిస్టెంట్ పోస్టులు తీసుకోకపోవడంతో మేము చేసిన సేవకు గుర్తింపు లేకుండా పోతోంది. భవిష్యత్ కెరీర్, శాలరీ పెరుగుదల, పెన్షన్ ప్రయోజనాలకు ఈ నిలదీత తీవ్ర నష్టం కలిగిస్తుంది" అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకుముందు నగర మేయర్ పీలా శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టిన తర్వాత బిల్ కలెక్టర్లు, సీనియర్ అసిస్టెంట్లు, సూపరింటెండెంట్లు వంటి విభాగాలకు స్టాండింగ్ కమిటీ ప్రతిపాదనలు ఆమోదించి ప్రమోషన్లు ఇచ్చిన విషయం తెలిసిందే. కానీ హెల్త్ అసిస్టెంట్ పోస్టుల విషయంలో మాత్రం ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడం ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తికి కారణమైంది.
ఉద్యోగులు ఇప్పుడు గ్రేటర్ కమిషనర్‌ని నేరుగా కోరుతున్నారు. "హెల్త్ అసిస్టెంట్ పోస్టులను వెంటనే భర్తీ చేసి, పబ్లిక్ హెల్త్ వ్యవస్థను బలోపేతం చేయాలి. పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లను వెంటనే ఇవ్వాలి. పబ్లిక్ హెల్త్‌కు అత్యంత కీలకమైన ఈ పోస్టులు ఖాళీగా ఉండడంతో వ్యర్థాల నిర్వహణ, డెంగ్యూ–%మలేరియా నియంత్రణ, ఫీల్డ్ హెల్త్ సర్వేలలోనూ ప్రతికూల ప్రభావం పడుతున్నట్లు అధికారులు కూడా అంగీకరిస్తున్నారు. ఇప్పటి వరకు నిలిచిపోయిన ఈ నియామకాలపై జీవీఎంసీ ఏ నిర్ణయం తీసుకుంటుందో అని ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు

# అనకాపల్లి జిల్లా పోలీసు కుటుంబాల సంక్షేమంపై కీలక నిర్ణయాలు

## విధినిర్వహణలో ప్రాణాలు అర్పించిన కుటుంబాలను ఆదుకుంటున్న పోలీసులు





**అనకాపల్లి, పెన్ పవర్, నవంబర్ 22:**
విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు అందాల్సిన అన్ని రకాల ప్రభుత్వ మరియు విభాగీయ ఆర్థిక ప్రయోజనాలు వేగంగా చేరేందుకు అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉమ్మడి అనకాపల్లి%–%అల్లూరి సీతారామరాజు జిల్లాలకు చెందిన డీసీజ్ పోలీస్ సిబ్బంది కుటుంబాల కేసుల పురోగతిపై ఆయన సమగ్రంగా సమీక్షించారు. సమీక్ష సమావేశంలో ఎస్పీ గ్రాట్యుటీ, ఏపీజీఎల్ఐ, పిఎఫ్, జిఐఎస్ కో–ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ప్రయోజనాలు, డెత్ బెనిఫిట్స్, ప్రభుత్వం అందించే యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ వంటి మొత్తం ఆర్థిక లబ్ధులు సకాలంలో బాధిత కుటుంబాలకు చేరేలా చర్యలు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఇప్పటికే పూర్తయిన ఫైళ్లను, ఇంకా పెండింగ్‌లో ఉన్న కేసులను పోల్చి, పెండింగ్ కేసులను తక్షణమే పరిష్కరించేందుకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు.

**కారుణ్య నియామకాలపై దృష్టిసారించిన ఎస్పీ..**
విధి నిర్వహణలో మరణించిన సిబ్బంది కుటుంబాలకు కారుణ్య నియామకాలు అత్యంత ముఖ్యమని పేర్కొన్న ఎస్పీ తుహిన్ సిన్హా పెండింగ్ కేసులను శీఘ్రం పరిష్కరించి బాధిత కుటుంబాలకు న్యాయం చేకూరేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. విధిలో గాయపడిన లేదా ప్రమాదాల్లో మరణించిన సిబ్బంది కుటుంబాలకు సంబంధించిన పిల్లల విద్య, ఉద్యోగ అవకాశాలు, అందాల్సిన బెనిఫిట్లు వంటి అంశాలపై వివరాలను సేకరించి తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు. సమీక్ష అనంతరం అనకాపల్లి జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో విధి నిర్వహణలో మరణించిన ఆరుగురు పోలీస్ సిబ్బంది కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.50వేల చొప్పున చెక్కులను ఎస్పీ తుహిన్ సిన్హా స్వయంగా అందజేశారు. హెచ్.సీ కె.దీనబంధు భార్య ఆర్.రాధా, పీసీ సిహెచ్.విజయ రామసింగ్, భార్య ఆర్.సుధారాణి, హెచ్.సీ వి.అప్పలరాజు, భార్య వి.లక్ష్మీకాంతం, హెచ్.సీ సిహెచ్.సాంబమూర్తి, భార్య సిహెచ్.గడ్డమ్మ, ఏఆర్ఎస్ఐ పి.రమణ, భార్య పి.వి.కుమారి, ఏఆర్ హెచ్.సీ వి.ఈశ్వరరావు %–% భార్య వి.పద్మ వీరికి పోలీసు శాఖ తమ సిబ్బందికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎస్పీ తెలిపారు. చెక్కుల పంపిణీ అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖ కోసం తమ జీవితాలను అర్పించిన సిబ్బందికి మేము ఎప్పటికీ రుణపడి ఉంటాము. వారి కుటుంబాలను ఆదుకోవడం మా ప్రథమ బాధ్యత. ఈ సహాయం, ఈ పరిరక్షణ భవిష్యత్తులో కూడా నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. సమావేశం మరియు కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు, ఏవో సి.హెచ్.తిలక్ బాబు, ఇన్స్పెక్టర్లు ఎస్.అప్పలనాయుడు, బి.రామకృష్ణారావు, పోలీస్ అడహక్ కమిటీ సభ్యులు, సూపరింటెంట్ ప్రతాప శేషయ్య, దేవరాజు, అలాగే కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యములో ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరం



**జ్ఞానపురం, పెన్ పవర్ నవంబర్ 22:** ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిర కార్యక్రమం భాగంగా సెయింట్ జోసెఫ్ కళాశాల (అటోనమస్), విశాఖపట్నం ఆధ్వర్యంలో శనివారం ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరం మెడికోవర్ క్యాన్సర్ హాస్పిటల్ సహకారంతో ప్రజలలో క్యాన్సర్ గురించి అవగాహన కల్పించడం, ముందస్తు గుర్తింపును ప్రోత్సహించడం లక్ష్యంగా ఏర్పాటుచేశారు. ఈ శిబిరం కార్పొరేటర్ శ్రీమతి కొడిగుడ్ల పూర్ణిమ %డ% శ్రీధర్ గారి కార్యాలయం సహాయంతో జోన్ – 5లోని జీవీఎంసీ జోనల్ కార్యాలయం సమీపంలోని 41 వార్డులో ఈ ప్రత్యేక శిబిర కార్యక్రమాన్ని నిర్వహించబడింది. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను పొందారు. మెడికోవర్ ఆసుపత్రి నిపుణులు, వైద్య సిబ్బంది పర్యవేక్షణలో వివిధ రకాల క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె. మాణిక్య కుమారి నాయకత్వంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విజయవంతంగా నిర్వహించారు. వాలంటీర్లు ప్రజలను చైతన్యపరచడం, వైద్య బృందానికి సహకరించడం వంటి పనులు చేశారు. డాక్టర్ ఆర్. లావణ్య అసిస్టెంట్ ఆంకాలజిస్ట్ శిబిరానికి హాజరై గర్భాశయ క్యాన్సర్‌తో బాధపడుతున్న రోగులకు సివిపి–స్క్రీనర్ పరీక్ష నిర్వహించారు. బ్రెస్ట్ క్యాన్సర్ రోగులను మామోగ్రఫీ ద్వారా కూడా పరీక్షించి అవసరమైన కౌన్సెలింగ్ మరియు తదుపరి మందులను అందిస్తారు. ఇతర వ్యాధులతో బాధపడుతున్న కొంతమంది పురుషులతో సహా దాదాపు 80 మందిని పరీక్షించారు. మెడికోవర్ ఆసుపత్రి ఈ శిబిరం ద్వారా రోగులకు 50% తగ్గింపు మరియు కొంతమంది పేద రోగులకు ఉచిత చికిత్సను అందిస్తోంది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ షైజి మరియు కళాశాల యాజమాన్యం ఎన్ఎస్ఎస్ యూనిట్‌ను అభినందిస్తూ ఇటువంటి ఆరోగ్య కార్యక్రమాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని, ముందస్తు గుర్తింపు ప్రాణాలను రక్షిస్తుందని తెలియజేశారు. ఈ ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం ద్వారా అనేక మంది ప్రజలు సమయానుసారంగా వైద్య సలహాలు, అవగాహన మరియు తదుపరి చికిత్సకు మార్గదర్శకత పొందారు.

# నాయకులు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండండి.





* రాష్ట్ర హోంమంత్రి అనిత

**పాయకరావుపేట, పెన్ పవర్, నవంబర్ 23:**నక్కపల్లి హోంమంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి అనిత ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నాయకులు సిద్ధంగా ఉండాలని మంత్రి అనిత స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలో నాయకులు ప్రజలకు మరింత చేరువగా ఉంటూ, వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని ఆమె సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ చేరేలా విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు.సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనేతలు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ దువ్వాడలో అక్షయ ఏరోస్పేస్ డ్రోన్ ఎక్సపో





**కూర్మన్నపాలెం :పెన్ పవర్ ,నవంబర్ 22** దువ్వాడ విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అటానమస్ లో విద్యార్థులకు డ్రోన్ సాంకేతికతలో తాజా పరిణామాలను పరిచయం చేయడానికి అక్షయా ఏరోస్పేస్ ఆధ్వర్యంలో డ్రోన్ ఎక్సపో నిర్వహించారు . ఈ కార్యక్రమంలో విద్యార్థులకు విద్యార్థులకు మానవరహిత ఏరియల్ వాహనాలు , ఆకాశ మ్యాపింగ్ విధానాలు, డ్రోన్ తయారీ, రక్షణ అనువర్తనాలు, ఏ ఐ ఆధారిత స్వయం-నిర్ధారిత ఎగరింపు సాంకేతికతలు వంటి తాజా అభివృద్ధులపై ప్రయెగాత్మ అనుభవాన్నికల్పించడం.ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం డ్రోన్ టెక్నాలజీలపై విద్యార్థుల్లో అవగాహన పెంచడం, పరిశ్రమ నైపుణ్యాలతో వారికి పరిచయం కల్పించడం, అలాగే ప్రాజెక్ట మరియు ఇంటర్న్షిప్ అవకాశాలపై వారికి స్పష్టమైన మార్గదర్శకతను అందించడం.ఈవెంట్‌ను నిర్వహించామని కళాశాల యాజమాన్యం తెలిపారు . కార్యక్రమం సమన్వయకర్తగా డా. కె.కె. దీపికా , రోహిణి కుమార్, డీన్ ఇండస్ట్రియల్ రిలేషన్స వ్యవహరించారు. విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ అటానమస్, అక్షయా ఏరోస్పేస్ మధ్య ఒక ముఖ్యమైన మెమోరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ కుదిరిందని .ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.జె.సుధకార్ మాట్లాడుతూ, సంస్థలో జరుగుతున్న డ్రోన్ ఎక్సపో చాలా విలువైన కార్యక్రమం. డ్రోన్ సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ సమయంలో, విద్యార్థులు , ఏరియల్ మ్యాపింగ్, డ్రోన్ తయారీ, రక్షణ అన్వయాలు, ఏ ఐ ఆధారిత స్వయంచాలిత సాంకేతికతల గురించి ప్రత్యక్ష అవగాహన పొందడం ఎంతో ఉపయోగకరం అని , విద్యార్థుల భవిష్యత్ కెరీర్‌కు దోహదపడే ఇంటర్న్షిప్ మరియు ప్రాజెక్ట అవకాశాలపై అవగాహన కల్పించినందుకు అక్షయ ఏరోస్పేస్ టీమ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. సుధాకార్ , రెక్టర్ డా. వి. మధుసూదనరావు , వివిధ విభాగాధిపతులు మరియు అధ్యాపకులు ఈ విలువైన, జ్ఞానవర్థక కార్యక్రమాన్ని నిర్వహించినందుకు అక్షయా ఏరోస్పేస్ టీమ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థుల భవిష్యత్ అభ్యాసం మరియు కెరీర్ అభివృద్ధికి ఎంతో మేలు చేస్తుందని వారు పేర్కొన్నారు.

## గౌరీ పరమేశ్వరుల మహోత్సవాల్లో పాల్గొన్న వైసిపి మళ్ళ విజయ ప్రసాద్





**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 22 :** పశ్చిమ నియోజకవర్గంలో శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవాలు భక్తి శ్రద్ధల నడుమ వైభవంగా కొనసాగుతున్నాయి. మహోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా మాజీ శాసనసభ్యులు, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త మళ్ళ విజయ ప్రసాద్ ఈ రోజు దేవాలయానికి విచ్చేసి దర్శించుకున్నారు. దేవస్థాన పురోహితుల సన్నిధిలో ఆయన పార్వతీ%-%పరమేశ్వరులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. కార్యక్రమం అనంతరం మాట్లాడిన మళ్ళ విజయ ప్రసాద్, గౌరీ పరమేశ్వరుల ఆశీర్వాదంతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అభ్యున్నతితో ఉండాలని కోరుకున్నారు. మహోత్సవాలను ఎంతో భక్తి భావంతో నిర్వహిస్తున్న దేవస్థాన కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా మహోత్సవాలు ప్రాంగణంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని, దర్శనాలు, ప్రత్యేక పూజలతో ప్రాంతం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. అన్ని వర్గాల ప్రజలు చేరి మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సహకరిస్తుండటం ప్రశంసనీయమని నిర్వాహకులు తెలిపారు.

# కూటమి పాలనలో శాంతిభద్రతలు ధ్వంసం

* ఏపీ పోలీసింగ్ దేశంలో అట్టడుగు స్థాయికి
* పోలీస్ వ్యవస్థను రాజకీయ ఆయుధంగా మార్చారని ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ఫైర్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 22 :**ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతలు పూర్తిగా నశించా యని, పోలీస్ వ్యవస్థను అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా "రెడ్ బుక్ రాజ్యాంగం ప్రకారం నడు పుతున్నారని వైయస్సార్సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి తీవ్ర స్థాయిలో విమర్శించారు. విశాఖపట్నం వైయస్సార్సీపీ కార్యాలయంలో ఆమె మీడియా తో మాట్లాడారు.కేంద్ర హోంశాఖ విడుదల చేసిన తాజా నివేదికలో ఏపీ పోలీస్ శాఖ దేశంలోనే చివరి స్థానం 36వ స్థానంలో నిలవడం, కూటమి పాలన వైఫల్యానికి స్పష్టమైన నిదర్శనమని ఆమె అన్నారు.కూటమి పాలనలో శాంతిభద్రతల పతనం
వరుదు కల్యాణి విమర్శల్లో ముఖ్యాంశాలు:
ఏపీ పోలీసింగ్ మొత్తం కూలిపోయి మహిళలకే కాదు ఏ వర్గానికీ రక్షణ లేని పరిస్థితి.కొత్తగా అమల్లోకి వచ్చిన బీఎన్ఎస్ చట్టాల అమల్లో రాష్ట్రం సంపూర్ణ వైఫల్యం.100 పాయింట్లలో కేవలం 16.70 పాయింట్లు మాత్రమే సాధించ డం దారుణమని వ్యాఖ్య.సాంకేతిక వినియోగం, సమన్వయం, ఆపరేషన్ ఎఫిషియన్సీ, పాలనా సంస్కరణల్లో కూడా ఏపీ అట్టడుగున.
"పోలీసింగ్ ఏం పనిచేయాలో మానేసి, రాజకీయ ప్రత్యర్థులను టార్గెట్ చేయడానికి మాత్రమే వాడుతున్నారు" అని ఆమె ఆరోపించారు.
జగన్ హయాంలో గౌరవం, ఇప్పుడు నిరాశ
జగన్ ప్రభుత్వం కాలంలో ఏపీ పోలీసులు దేశంలో అత్యుత్తమంగా నిలిచారని ఆమె గుర్తుచేశారు.ఏడాదిలో 85 జాతీయ అవార్డులు
దిశా యాప్ ద్వారా 1.30 కోట్ల మంది మహిళ లకు రక్షణ,దిశా పోలీసులు, స్పెషల్ డిసిపీలు నియామకం,శాంతిభద్రతలపై నెలవారీ సమీక్షలు,ఇప్పుడున్న పరిస్థితుల్లో పోలీసులు తలెత్తుకోలేని స్థితిలో ఉన్నారని వ్యాఖ్యానిం చారు.రక్షకుల్ని భక్షకులుగా మార్చింది కూటమి పాలన వరుదు కల్యాణి ఆరోపణలు మరింత ఘాటుగా మారాయి:
ఐపీఎస్ అధికారులపై అక్రమ కేసులు
ప్రతిపక్ష నాయకులు, నిజాయితీ పోలీసులపై వేధింపులు,టీడీపీ నేతల దుర్వినియోగంపై చర్యలు లేకపోవడం,స్పీకర్ నుండి ఎమ్మెల్యేల వరకూ పోలీసులపై అవమానకర వ్యాఖ్యలు ఏ చర్యా లేదు,పోలీస్ దుస్తుల వారసత్వమైన త్రీ-లయన్ చిహ్నాన్ని మూడు పార్టీలకు "తొత్తుల చిహ్నంగా" మార్చారని తీవ్ర విమర్శ చేశారు.
మహిళలు, చిన్నారుల రక్షణలో ఘోర వైఫల్యం
మహిళలపై నేరాలు నియంత్రణలో పూర్తిగా ఫెయిల్,చిన్నారులపై లైంగిక దాడుల కేసుల్లో దేశవ్యాప్తంగా విమర్శలు,మద్యం, బెల్టుషాపు లు, డ్రగ్స్, గంజాయి నియంత్రణలో పతనం
ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ కేసుల్లో పెరుగుదల
ఇదంతా మంచి పాలనా? ఇది పూర్తిగా ప్రజలను ముంచే పాలన మాత్రమే అని ఆమె ధ్వజమె త్తారు.హోంమంత్రి, ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ హోంశాఖ పనితీరుకు కేం ద్రం ఇచ్చిన ఫెయిల్యూర్ రిపోర్ట్ కార్డు ముందు నైతిక విలువలు ఉంటే:



సీఎం చంద్రబాబు,హోంమంత్రి అనిత,తక్షణమే రాజీనామా చేయాలని కల్యాణి డిమాండ్ చేశారు.కోర్టు విజువల్స్ ట్రోలింగ్ కూటమి దిగజా రుడు రాజకీయాల పరాకాష్ట వైయస్ జగన్ కోర్టుకు హాజరైన సందర్భంలో కోర్టు లోపలి విజువల్స్‌ను బహిర్గతం చేయడం చట్టపరంగా దారుణమని ఆమె అన్నారు.తమపై ఉన్న అవినీతి కేసులను మరుగుపరచడానికే ఇలాం టి పద్ధతులు అవలంబిస్తున్నారని ఆరోపించా రు,ప్రజల రక్షణకే పోలీసులు రాజకీయాలకు కాదు ప్రజలు కట్టిన పన్నులపై విలాసాలు చేస్తున్న కూటమి నేతలు ప్రజల రక్షణలో విఫల మయ్యారని విమర్శిస్తూ:ఇప్పటికైనా అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం పాలించండి. మహిళలు, చిన్నారుల రక్షణకు పోలీసులను ఉపయోగించండి. – వరుదు కల్యాణి

## మెడికల్ కళాశాలల ప్రైవేటికరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ

* ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులచే సంతకల సేకరణ కార్యక్రమం.
* వైసిపి మండల నాయకులు కిల్లో పిత్ బాస్, సోనియా తిరుపతి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 22.** మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థుల చేత సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించినట్లు వైసీపీ మండల నాయకులు కిల్లో పిత్ భాస్, సోనియా తిరుపతిరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు శనివారం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేస్తూ పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తుందని, తక్షణమే ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ చేస్తే వైద్య విద్య ఏవిధంగా పేదలకు దూరమవుతుందో కళాశాల విద్యార్థిని విద్యార్థులకు వివరించమన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కొరకు పనిచేయాలని, ప్రైవేటీకరణను విరమించుకోకపోతే వైసిపి తరపున పోరాటం ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు సూర్పొండి గోపాల్, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బినామీ టెంట్ హౌస్ ల రాజ్యం.



**అరకులోయ పెన్ పవర్ 21** :అరకులోయలో మినమిల టెంట్ హౌస్ లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయని, పెసా తీర్మానం లేకుండా, పర్యావరణానికి విరుద్ధంగా గిరిజన గ్రామాలను ఆనుకొని అనుమతి లేని అక్రమ టెంట్ హౌస్ లు బినామి దారులు నిర్మిస్తున్నారని స్థానిక గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక అండదండలతో పంచాయతీ అధికారుల సహకారంతో అక్రమ టెంట్ హౌస్ లను నిర్మిస్తున్నారని ప్రభుత్వం ఆదాయానికి బినామీదారులు గండి కొడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పచ్చని పల్లెటూర్ల గ్రామాలను అనుకొని పర్యావరణానికి విరుద్ధంగా నిర్మిస్తున్నారని, బినామీ వ్యాపారస్తులు పచ్చని పంట పొలాలు నాశనం చేస్తున్నారని, పచ్చని చెట్లు ధ్వంసం చేస్తున్నారని పర్యావరణానికి విరుద్ధంగా విపరీతమైన ప్లాస్టిక్ సృష్టిస్తున్నారని, టెంట్ హౌస్ లలో బహిరంగ మలావిసర్జన చేస్తూ పర్యావరణానికి ముప్పు వాటిల్లే విధంగా టెంట్ హౌస్ లు నిర్మిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం అనుమతి లేని ప్రదేశాల్లో టెంట్ హౌస్ లు నిర్మించడం వల్ల పర్యాటకుల ముసుగులో అసాంఘిక కార్యక్రమాలు పాల్పడే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. అమాయక గిరిజన గ్రామాల సమీపంలో లాడ్జిలు రెస్టారెంట్లు టెంట్ హౌస్ లు నిర్మించి ప్లాస్టిక్ ఫాల్తిన్ సంచులు అధికంగా ఉత్పత్తి చేస్తూ పర్యావరణానికి ముప్పు కలిగిస్తున్నారని పలువురు పర్యావరణ ప్రేమికులు విచారం వ్యక్తం చేస్తున్నారు.ఉదాహరణకు. అరకులోయ మండలం మాడగడ గ్రామపంచాయతీ బోసుబిడ్డ గ్రామం సమీపంలో పచ్చని పంట పొలాల మధ్యలో ప్రభుత్వ అనుమతి లేకుండా బినామీదారులు అక్రమ టెంట్ హౌస్ లు నిర్మాణం చేపడుతున్నారని, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని, అమాయక గిరిజన గ్రామాల సమీపంలో పెద్దపెద్ద హోటల్ రిసార్ట్స్ లాడ్జిలు టెంట్ హౌస్ లకు ప్రభుత్వ అధికారులు అనుమతులు ఎలా మంజూరు చేస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. గిరిజన గ్రామాల సమీపంలో పచ్చని పంట పొలాల మధ్యలో పర్యావరణానికి విరుద్ధంగా బినామీ దారులు టెంట్ హౌస్ లు పర్యావరణానికి హాని కలిగిస్తున్నారని, అనుమతి లేని టెంట్ హౌస్ ల వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుందని పలువురు స్థానిక గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణానికి హాని కలిగిస్తూ సారవంతమైన భూమినీ ప్లాస్టిక్ పాలిథిన్ కవర్లను హానికలిగిస్తున్నారని, ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూన్న టెంట్ హౌస్ నిర్మాణం పనులు తక్షణమే నిలుదల చెయ్యాలని పర్యావరణ ప్రేమికులతో సహా స్థానిక గిరిజనులు విజ్ఞప్తి చేశారు. నిర్మాణం పనులు ఆపకపోతే జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు, జిల్లా రెవెన్యూ శాఖ, జిల్లా పంచాయతీ అధికారులకు పిర్యాదు చేస్తామని, కోర్టులు సైతం ఆశ్రయిస్తామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.
వివరణ. అరకులోయ రెవెన్యూ అధికారులకు చరవాణిలో వివరణ కోరగా అనుమతి పత్రం మంజూరు చేశామని వారు తెలిపారు.
మడగడ గ్రామపంచాయతీ అధికారులకు చరవాణిలో వివరణ కోరగా స్పందించలేదు.

## మాజీ మంత్రి గుడివాడ గురునాథ్ రావు వర్ధంతి

నివాళులర్పించిన వైఎస్ఆర్సీపీ నేతలు



**విశాఖ దక్షిణం పెన్ పవర్, నవంబర్ 22** :మాజీ మంత్రివర్యులు స్వర్గీయ గుడివాడ గురునాథ్ రావు 24 వ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ వైఎస్ఆ ర్సీపీ నాయకులు ఘనంగా నివాళు లు అర్పిం చారు. విశాఖ జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు కె కె రాజు గారు గురునాథ్ రావు విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా జిల్లాలో ప్రజాసేవకు గురునాథ్ రావు గారి చేసిన కృషిని ఆయన స్మరించుకు న్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్న జానకి రామ్, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు బోని శివ రామకృష్ణ, మెరుగు గణేష్, సీనియర్ నాయకులు బంగారు భవాని శంకర్, లక్ష్మణరా వు, పద్మ శేఖర్, బి. సురేష్ తదితరులు పాల్గొన్నారు.
నాయకులు గురునాథ్ రావు ప్రజా సేవా పట్ల అంకితభావాన్ని కొనియాడుతూ ఆయన అడు గుజాడల్లో నడుస్తామని తెలిపారు.

# సీలేరు-పాలగెడ్డ అంతర్రాష్ట్ర రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలి

డిసిసి కార్యదర్శి శ్రీనివాస్ డిమాండ్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 22:** అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం సీలేరు నుంచి వై. రామవరం మండలం పాలగెడ్డ వరకు ఉన్న అంతర్రాష్ట్ర రహదారి పనులు వెంటనే ప్రారంభించాల్సిందిగా డిసిసి కార్యదర్శి కారే శ్రీనివాసు డిమాండ్ చేశారు.అయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ, "ఎన్నో సంవత్సరాలుగా శిథిలావస్థలో ఉన్న ఈ రహదారికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి కాంట్రాక్టర్లకు అప్పగించినప్పటికీ పనులు జరుగడం లేదు. అక్టోబర్ నెలలో ప్రారంభించిన పనులు తర్వాత వదిలేశారని, మార్చి నెలలో ఈ రోడ్డులో ఒక వ్యక్తి ప్రమాదంలో మరణించారని," అని ఆయన తెలిపారు.అయితే, రోడ్డు ప్రమాదాలు సంభవించినా ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "ఇలాంటి నిర్లక్ష్యం కొనసాగితే, రోడ్డులో పెద్ద ఎత్తైన ప్రమాదాలు, మరణాలు సంభవించవచ్చు. ఇప్పటికీ ఆర్ అండ్ బి అధికారులు స్పందించి పనులను ప్రారంభించకపోతే, ఏదైనా ప్రమాదానికి వారు సొంత బాధ్యత వహించాల్సి వస్తుంది," అని ఆయన హెచ్చరించారు. సీలేరు%-%పాలగెడ్డ రహదారి మరమ్మతులు వెంటనే పూర్తి చేయడం స్థానిక ప్రజల ప్రాణ రక్షణకు అత్యంత అవసరమని పేర్కొన్నారు. కావున అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు నిర్మాణం పనులు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.


# తుంగలాం ప్రజల సమస్యను పరిష్కరించిన ఏం ఎల్ ఏ పల్లా కు అభినందనలు





**కూర్మన్నపాలెం :పెన్ పవర్ ,నవంబర్ 22** ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెర దించుతూ గాజువాక శాసనసభ్యు మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తుంగలాం గ్రామానికి ఇచ్చిన మాట ప్రకారం గ్రామ ప్రజల కలను సాకారం చేస్తూ గ్రామంలో నివాసగృహాల మీదుగా వెళుతున్న 33/11కె వి హై టెన్షన్ వైర్లను తొలగించడం పై అధికారులుకు ఆదేశాలు ఇవ్వడం తో ఈ యొక్క బృహత్తర కార్యక్రమాన్ని తన భుజస్కంధాలపై వేసుకుని ఎలక్ట్రిసిటీ అధికారులను మరియు సిబ్బందిని మరియు ఎమ్మెల్యే ని సమన్వయపరచుకుంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం కావడానికి ఎంతో కృషి చేసిన కూటమి నాయకుడు కరణం ముత్యాలనాయుడు, ఎలక్ట్రిసిటీ అధికారులకు సిబ్బందికి అందరికి మా గ్రామ ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు .

# కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న విద్యార్థిని పరిమర్శించిన డాక్టర్ పసుపులేటి లక్ష్మణరావు



**గూడెం కొత్త వీధి/చింతపల్లి,పెన్ పవర్,నవంబర్ 22:** విశాఖపట్నంలోని కేజీహెచ్ ఆసుపత్రిలో చింతపల్లి ఏపీఆర్ కాలేజ్ లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపిసి చదువుతున్న ముంచంగి పుట్టు మండలానికి చెందిన విద్యార్థి విచ్చంగి వినోద్ కుమార్ చికిత్స పొందుతున్నారు. ఆర్థోపెడిక్ వార్డులో చికిత్స పొందుతున్న వినోద్ కుమార్ ను ఆంధ్ర వైద్య కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పసుపులేటి లక్ష్మణరావు పరామర్శించారు. విద్యార్థి యొక్క ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందేలా చూడాలని తోటి వైద్యులకు సూచించటం జరిగింది.

# కష్టపడే నాయకులకు ప్రాధాన్యం





- దేవిడ్ రాజు నియామకాన్ని వాసుపల్లి అభినందన
- వాసుపల్లిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన 37వ వార్డు శ్రేణులు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 22 :**వైఎస్ఆర్సిపి పార్టీ కష్టపడే కార్యకర్తలకు సరైన గుర్తింపు ఇచ్చే పార్టీ అని మాజీ ఎమ్మెల్యే, పార్టీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ పేర్కొ న్నారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమి తులైన రేయి దేవిడ్ రాజు శనివారం ఆసీలమెట్ట కార్యాలయంలో వాసుపల్లిని మర్యాదపూర్వ కంగా కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మా ట్లాడుతూ దేవిడ్ రాజు వైఎస్ఆర్సిపి పార్టీలో నిస్వార్థంగా, కష్టపడి పనిచేస్తున్న నాయకుల్లో ఒకరని, 37వ వార్డు కార్పొరేషన్ ఎన్నికల్లో కార్పొరేటర్ చెన్నా జానకిరామ్తో కలిసి పార్టీ విజయంలో కీలక భూమిక పోషించారని తెలిపా రు. పార్టీ అధిష్ఠానం క్షేత్రస్థాయిని పరిశీలించి, పనిచేసేవారికి పదవులు అందజేస్తోందని చెప్పారు.జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యల పరి ష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

తనను జిల్లా ఉపాధ్యక్షుడిగా గుర్తించి పదవి ఇచ్చినందుకు పార్టీకీ, వాసుపల్లి గణేష్ కుమా ర్‌కీ దేవిడ్ రాజు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని, రాబో యే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి మళ్లీ అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లా ఎస్పీ సెల్ ఉపాధ్యక్షుడు %ఽ% కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, జిల్లా సెక్రటరీ %ఽ% 37వ వార్డు ఇంచార్జ్ గనగల రామరాజు, 37వ వార్డు అధ్యక్షుడు ఆకుల యేసు, 30వ వార్డు అధ్యక్షుడు మాణిక్యాల రావుతో పాటు వార్డు, జిల్లా నాయకులు పలువురు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో మృతి చెందిన అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ అటవీశాఖ ద్వారా సంజీవిని స్కీమ్

డిఎఫ్ఓ చేతుల మీదగా కుటుంబానికి 5 లక్షల రూపాయల చెక్కు




**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 22 :-** గత సంవత్సరం సీలేరు రేంజ్ ఆఫీసులో అసిస్టెంట్ బీట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తుండగా ఆకస్మికంగా మరణించిన బి. తిరుపతిరావు కుటుంబానికి అటవీశాఖ తరఫున సంజీవిని స్కీమ్ కింద 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. డిఎఫ్ఓ వై వి నరసింహరావు చేతుల మీదుగా ఈరోజు తిరుపతిరావు కుటుంబ సభ్యులకు చెక్కును అందజేస్తూ అటవీ సంరక్షణలో బీట్ ఆఫీసర్లు ఎదుర్కొనే ప్రమాదాలు, ఒత్తిడులు విశేషం. తిరుపతిరావు సేవలు శాఖకు చిరస్మరణీయం. ఆయన కుటుంబానికి అన్ని విధాలా తోడుంటాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు ఎస్. వెంకటరావు, సిహెచ్. సింహాచలం పడాల్ పాల్గొన్నారు.అటవీశాఖ అధికారులు ఈ సందర్భంగా మరణించిన బీట్ ఆఫీసర్‌కు నివాళు లర్పించారు.

# నాలుగు లేబర్ కోడ్లపై వ్యతిరేకంగా ధర్నా




### ఎంపీడీవో కార్యాలయం ముందు జీవో కాపీలు దగ్ధం

### సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్

**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 22 :-** కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నాలుగు లేబర్ కోడ్ల అమలుకు వ్యతిరేకంగా కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. కొత్తగా జారీ చేసిన ఉత్తర్వులు కార్మికులపై తీవ్రమైన దెబ్బ అని పేర్కొంటూ స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఎదుట జీవో కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం దిగితే తప్ప కార్మిక వర్గానికి న్యాయం జరగదు. మా నిరసనలు, సమ్మెలను గణనలోకి తీసుకోకుండా కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను బలవంతంగా అమల్లోకి తెస్తోంది అని తీవ్ర స్థాయిలో విమర్శించారు. అతను ఇంకా మాట్లాడుతూ ఈ కోడ్లు వలస పాలనకాలం చట్టాలకంటే కూడా దారుణంగా ఉన్నాయి. యాజమాన్యాలకు సంపూర్ణ ఆధిపత్యం కల్పించే ఆయుధాల్లా పనిచేస్తాయి. మచ్చుకు ఒక ఉదాహరణ ఇప్పటివరకు 100 మందికి పైగా కార్మికులు ఉన్న కర్మాగారంలో లే-ఆఫ్ లేదా లాకౌట్ చేయాలంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. ఇప్పుడు ఆ పరిమితిని 300 మంది వరకు పెంచేశారు. అంటే 300 మందికి దిగువున్న ఫ్యాక్టరీలు యాజమాన్యాలు తమ ఇష్టం వచ్చినట్లు లే-ఆఫ్, లాకౌట్లు చేయొచ్చు. దీంతో ఉద్యోగ భద్రత తీవ్ర ప్రమాదంలో పడుతుంది అని తెలిపారు.కార్మిక హక్కులు, జీతభత్యాలు, భద్రత కత్తి మీద సామనని ఆయన వ్యాఖ్యానించారు. కార్పొరేట్లకు పూర్తి స్వేచ్ఛ, కార్మికులకు బానిసత్వం అదే ఈ కోడ్ల అసలు ఉద్దేశ్యం అని చిన్నయ్య పడాల్ ఆరోపించారు. కార్యక్రమంలో విఆర్ఏ సంఘం మండల నాయకులు కళ్యాణం, కృపారావు, అంగన్వాడి యూనియన్ నాయకులు రాసి, శిరీష, ఆసుపత్రి సానిటేషన్ కార్మికులు ఈశ్వరరావు, నారాయణరావు, కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.అలాగే ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి పద్మ కూడా నిరసనలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీలు విశాఖ స్టీల్ ప్లాంట్

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రౌండ్‌టేబుల్ సమావేశం

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటానికి సిద్ధం: జిల్లా అధ్యక్షుడు కె.కె. రాజు






**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 22 :**వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకర ణ మరియు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈరోజు అల్లూరి సీతారామ రాజు విజ్ఞాన కేంద్రంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశాన్ని పాకా సత్యనారా యణ అధ్యక్షత వహించగా, విశాఖ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్.సి విభాగం అధ్యక్షులు బోని శివ రామకృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.ముఖ్య అతిథిగా పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షులు శ్రీ కె.కె. రాజు గారు మాట్లాడుతూమెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై తీవ్ర విమర్శలు ప్రభుత్వ మెడి కల్ కాలేజీలను ప్రైవేటీకరించడం విద్యను వ్యాపారాసక్తికి గురిచేసే చారిత్రాత్మక తప్పిద మని పేర్కొన్నారు. ఈ అన్యాయ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాన్ని చేపట్టాలని జగన్‌మోహన్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు అందిన ట్లు తెలిపారు. ఈ ఉద్యమానికి ప్రజల నుంచి భారీ స్పందన వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంగీకరించ లేని చర్య,స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు కూటమి ప్రభుత్వం చూపుతున్న వేగం ప్రజలకు అన్యా యమని, ఈ సందర్భంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు క్షమించరానివని రాజు గారు అన్నారు.స్టీల్ ప్లాంట్ కోసం ప్రాణ త్యాగం చేసిన కార్మికుల కుటుంబాలు, భూములు ఇచ్చిన రైతులు, వేలాది ఉద్యోగుల మనోభావాలు దెబ్బతిన్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశా రు.అలాగే స్టీల్ ప్లాంట్ యూనియన్ నాయకులు ఏ విధమైన పోరాటం చేసినా వారికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని, పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు.ప్రముఖ నాయకుల హాజరుసమావేశంలో సమన్వయకర్తలు వాసుపల్లి గణేష్ కుమార్, తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, మొల్లి అప్పారావు,మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్,కమ్యూనిస్టు పార్టీ నాయకులు లోకనాథం, ఆదినారాయణ, వామన్ రావు,కార్పొరేటర్లు రేయ్ వెంకటరమణ, చెన్న జానకిరామ్,నాయకులు అల్లంపల్లి రాజాబాబు, ఆల్ఫా కృష్ణ, బాజీ నాయుడు, తుళ్ళి చంద్రశేఖర్, పరదేశి, భవాని శంకర్, లక్ష్మణరావు, దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాపురంలో మెగా జాబ్ మేళా విజయవంతం

319 మంది యువతకు ఉపాధి అవకాశాలు




**ములగాడ, పెన్ పవర్, నవంబర్ 22** :విశాఖ పశ్చిమ నియోజకవర్గంలోని పారిశ్రామిక ప్రాంతం మల్కాపురం మరిడిమాంబ కళ్యాణ మండపంలో, ఎమ్మెల్యే గణబాబు ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నిర్వహించిన మెగా జాబ్ మేళా విశేష స్పందనతో విజయవం తంగా ముగిసింది.
ఈ కార్యక్రమానికి భారీగా హాజరైన నిరుద్యోగ యువతి,యువకుల్లో సుమారు 319 మందికి తక్షణ ఉపాధి అవకాశాలు లభించడం ఈ మేళా ప్రత్యేకతగా నిలిచింది.ఇలాంటి జనహిత కార్యక్రమాన్ని అత్యుత్తమంగా నిర్వహించి, ప్రాం తీయ యువతకు ఉద్యోగావకాశాలు అందించి నందుకు ఎమ్మెల్యే గణబాబుకి అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు బిజెపి నాయకులు విశాఖ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కలిదిండి బద్రీనా థ్, సోమద సురేష్, జ్ఞానేశ్వర్, సంతోష్ తదితరులు.
ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ఉద్యోగార్థులు పాల్గొన్నారు.

## ఏడు వారాల వెంకన్న సన్నిధిలో ఉరుమెత్తిన భక్తి సందడి

గోవింద నామ స్వరాలతో మారుమోగిన ఆలయ ప్రాంగణం







**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్22**:కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి క్షేత్రంలో శనివారం భక్తుల రద్దీ తారాస్థాయికి చేరుకుంది. తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల నుండి కూడా వేలాది గా భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి స్వామివారి నిలువెత్తు దర్శనం చేసుకున్నారు. ఏడు వారాల నోముతో వచ్చే భక్తుల ప్రవాహం ఉదయం నుంచే కొనసాగి ఆలయ పరిసర ప్రాంతమంతా భక్తుల నినాదాలతో కిక్కిరిసిపోయింది.వేకువ జామున ఆలయం ఘోషాలతో మేల్కొలపబడగా, స్వామివారికి సుప్రభాత సేవ, అలంకరణోత్సవం, ఐశ్వర్య లక్ష్మి హెూమం వైభవంగా నిర్వహించారు. మొదటి హారతి దర్శించుకోవడం దైవసాక్షిగా భావిస్తూ వేలాది మంది భక్తులు దీర్ఘ క్యూలైన్లలో సహనంగా నిలిచారు. స్వామివారి తొలి దర్శనం పొందేందుకు భక్తులు తెల్లవారుజామునే చేరుకోవడం విశేషం.ఆలయ ఆవరణలో ఏడు వారాల నోము నోసుకొనే భక్తులు ఏడు ప్రదక్షిణాలు చేసి, నెయ్యి దీపాలు వెలిగిస్తూ, ఓం నమో వెంకటేశాయ ు గోవింద గోవింద నినాదాలతో గర్భగుడి వరకు మారుమ్రోగాయి. ఈ సందర్భంగా ఆలయం మాడ వీధులు, ప్రక్క వీధులు భక్తులతో నిండిపోయాయి. క్రమశిక్షణతో ముందుకు సాగుతున్న భక్తులకు వాలంటీర్లు సహకరించారు.
భక్తుల సౌకర్యార్థం తాగునీరు, పార్కింగ్, మెడికల్, అత్యవసర సేవలు, శానిటేషన్ సిబ్బంది నియామకం వంటి విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు ఆలయ ఉప కమిషనర్ నల్ల సూర్య చక్రధర్ రావు తెలిపారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీసు శాఖ అదనపు బందోబస్తు ఏర్పాటు చేసింది. ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక మార్గాలు అమలులోకి తెచ్చారు. ఆర్టీసీ ప్రత్యేక బస్సులు కూడా నడపడం వల్ల భక్తులకు రాకపోకలు సులభంగా జరిగాయి.స్వామివారి దర్శనం అనంతరం ఆలయ సన్నిధిలో ఏర్పాటు చేసిన అన్నప్రసాదం భక్తులకు పెద్ద ఆకర్షణగా నిలిచింది. భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రసాదాన్ని స్వీకరించి తీరప్రాంతం విడిచి వెళ్ళారు. భక్తులెవరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సేవలు సజావుగా సాగాయని ఆలయ అధికారులు వెల్లడించారు.



## క్రమశిక్షణతో విద్య నేర్వండి, జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోండి.





ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత.

**ఏలేశ్వరం, పెన్ పవర్, నవంబర్ 22:** క్రమశిక్షణ నేర్చుకుంటే మీ జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి సునీత అన్నారు. స్థానిక డిగ్రీ కాలేజీ విద్యార్థులు సాయిబాబా మెట్టపై ఫ్రెషర్స్ డే ను శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. సాయిబాబా మెట్ట ప్రాంతంలో ప్రకృతి ఒడిలో అధ్యాపకుల పర్యవేక్షణలో విద్యార్థినీ విద్యార్థులు ఆనందోత్సాహాల మధ్య ఫ్రెషర్స్ డే ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. డి . సునీత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో చదివే విద్యార్థులకు అన్ని విధాల వారికి అవసరమైన విద్యా బోధనకు సంబందించిన వనరులు ఉన్నాయని ఇంకా ప్రభుత్వం నుండి పిఎం ఉషా లో భాగంగా బెంచ్ లు, టేబుళు ప్రయోగ శాల పరికరాలు వస్తున్నాయని వీటిని సవ్యంగా ఉపయోగించుకొని క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థితికి చేరాలని కోరారు. దీనిలో భాగంగా సంప్రదాయ బద్ధంగా వనభోజనాలు ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ కు దూరంగా ఉండాలనే ఉద్దేశ్యంతో అరిటాకులలో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో చల్లని ప్రకృతిలో చాలా ఉల్లాశంగా గడిపారు. విద్యార్థులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే డిగ్రీ లో ప్రవేశం పొంది ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ, అధ్యాపకులు కె. సురేశ్, వి. రామారావు, శ్రీ లక్ష్మి, వీరభద్ర రావు, డా. బంగార్రాజు, సతీశ్, కుమారి మేరీ రోజలీనా, రాజేష్ అధ్యాపకేతర సిబ్బంది సత్యనారాయణ , ధర్మ రాజు , దివ్య,రామలక్ష్మి కమల, కళావతి , విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మోతుగూడెం ఎస్సై సాదిక్



**చింతూరు పెన్ పవర్ నవంబర్ 22:** మోతుగూడెం గ్రామంలో నక్సలైట్స్ బంద్ కారణంగా బస్సులు నిలిచిపోవడంతో మంగంపాడు గ్రామానికి చెందిన ఒక గిరిజన కుటుంబం అక్కడే చిక్కుకుపోయింది. నెలల పిల్లలు ఉన్న ఆ కుటుంబం ఇబ్బందులను గమనించిన మోతుగూడెం పోలీస్ స్టేషన్ ఎస్సై ఎస్ కే సాదిక్ మానవత్వం చాటుకుంటూ వారికి సహాయం చేశారు. పసికందుకు పాలు, పెద్దలకు భోజనం ఏర్పాటు చేసిన ఎస్సై, చలితో ఇబ్బంది పడుతుండటాన్ని గుర్తించి దుప్పట్లు కూడా అందజేశారు. అకస్మాత్తుగా ఏర్పడిన పరిస్థితుల్లో తక్షణమే స్పందించిన ఎస్సై సాదిక్ చేసిన ఈ సేవా కార్యక్రమాన్ని స్థానికులు మెచ్చుకుంటున్నారు.

## ఘనంగా సత్యసాయి పుట్టినరోజు వేడుకలు





**అంబాజీపేట, పెన్ పవర్, నవంబర్ 22:**భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి 100 జన్మదినోత్సవం పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహించారు.
శ్రీ సత్య సాయి సేవా సంస్థలు అంబాజీపేట వారి ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలు నాగమల్లి చెట్టు, నాగబత్తులవారి పాలెం,పండువారిపేట లోగల 160 మంది విద్యార్థులు 20 మంది ఉపాధ్యాయులు మరియు సిబ్బంది 10 మంది అంగన్వాడీ పిల్లలకు మిఠాయిలు బిస్కెట్ ప్యాకెట్లు పెన్, పెన్సిల్, స్కేల్ కూడిన కిట్స్ పంచిపెట్టడం జరిగింది. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి 100 జన్మదినోత్సవం పురస్కరించుకొని ఈ కార్యక్రమం చేయడం జరిగింది. అన్నీ మతముల సారము ఒక్కటే అని చెపుతూ సత్య ధర్మ శాంతి ప్రేమ అహింసలతో జీవితం మెలగాలని తల్లీ తండ్రుల పట్ల గురువుల పట్ల గౌరవంతో మెలగాలని తెలియచేపుతూ ఈ కార్యక్రమం పూర్తి చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో సేవా సంస్థల సభ్యులైన ఎన్ విజయ సాయి, బీ.పాండురంగ, జే.జగన్నాథం, పీ. గిరి, ఎన్ ప్రభాత్, ఎన్. హర్షిత్ పాల్గొన్నారు .

## వైఎస్ జగన్ ను ముఖ్యమంత్రి ని చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.





**కిర్లంపూడి, పెన్ పవర్, నవంబర్ 22:** మళ్లీ ఈ రాష్ట్రానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రతిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. శనివారం అన్నవరం వైస్సార్సీపీ నాయకులు ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జి ముద్రగడ గిరిబాబు ను ఆయన కార్యాలయంలో కలిసి కోటి సంతకాలు సేకరణ లో భాగంగా పట్టణంలో జరిగిన సంతకాలు చేసిన ప్రతులను వైసిపి నాయకులు ముద్రగడ గిరిబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన అన్నవరం వైసిపి నాయకులను, కార్యకర్తలను అభినంధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైస్. జగన్ ను ముఖ్యమంత్రి చెయ్యాల్సిన అవసరం ఉందని,ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచెయ్యాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గం ప్రజలకు మేలు చేసే దిశగా పార్టీ కార్యక్రమలను ఇదే ఉత్సాహంతో చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో శంఖవరం మండలం కన్వినర్ నరాల శ్రీనివాస్, పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు సరమర్ల మధుబాబు, వాణిజ్య విభాగం అధ్యక్షులు గణేశుల బాబ్జీ, ఆసిన శ్రీనివాస్, బలువు హరిబాబు, అన్నవరం వార్డు సభ్యులు సింగంపల్లి రాము, యాళ్ల భాస్కర్ రావు, కోమిరిశెట్టి శ్రీనివాస్, గునూరు పోతురాజు, ఎల్ఐసి నాయుడు, రాయి శ్రీనివాస్, కొంతం కోటి, కర్రి రమేష్, దోమాడ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి జయంతి వేడుకలను విజయవంతం చేయండి-ఎంపీడీవో లక్ష్మణరావు

**గంగవరం, పెన్ పవర్, నవంబర్ 22:**ఈనెల 23న నిర్వహించిన శ్రీ సత్య సాయి బాబా జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఎంపీడీవో లక్ష్మణరావు కోరారు. ఈ కార్యక్రమానికి మండలంలోని మండల స్థాయి అధికారులు అందరూ తప్పక హాజరు కావాలన్నారు. అలాగే మండలంలోని ప్రజా ప్రతినిధులు ,మాజీ ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, యువత హాజరు కావాలని కోరారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ల అమలుకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాల ధర్నా




**కాకినాడ,, పెన్ పవర్, నవంబర్ 22:**కాకినాడ కలెక్టరేట్ వద్ద కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 21న లేబర్ కోడ్ల అమలును వ్యతిరేకిస్తూ ధర్నా నిర్వహించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల జీవోను ధగ్నం చేశారు.నాయకులు మాట్లాడుతూ, 2015 తర్వాత కార్మిక సమస్యలపై లేబర్ కాన్ఫరెన్స్ నిర్వహించకపోవడం కేంద్ర ప్రభుత్వ వర్గపక్ష వైఖరిని చూపిస్తోందన్నారు. 300 మందిలోపు పనిచేసే పరిశ్రమలు ప్రభుత్వ అనుమతి లేకుండా లాక్‌ఔట్, లేఅఫ్ చేయడానికి అవకాశం ఇవ్వడం కార్మిక హక్కులపై దాడి అని అన్నారు. గిగ్ వర్కర్లు, ప్రభుత్వ స్కీమ్ వర్కర్లను కార్మికుల నిర్వచనం నుండి దూరం చేయడం, ప్రమాదాలకు యజమాని బాధ్యత తొలగించడం వంటి నిబంధనలు కార్మికులను నయా బానిసలుగా మార్చే ప్రయత్నమని వర్గీకరించారు.కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని, లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పారదర్శకత పాలనకే గ్రామసభలు-పిడి నాగమహేశ్వరరావు



**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 22.**గ్రామస్థాయిలో ప్రజలకు పారదర్శక పాలన అందించడమే గ్రామ సభల ముఖ్య ఉద్దేశమని డ్వామా పిడి ఎం. నాగ మహేశ్వరరావు అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామసభను శనివారం నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి .రాజ్ మనోహర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి పిడి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని కోరుకునే వారికి నూతన జాబ్ కార్డులను మంజూరు చేసి వెంటనే పని కల్పించాలని ఏపీఓ లకు సూచించారు. ఇటీవల ఈ కేవైసీ కారణంగా రద్దయినా లేదా తొలగించిన జాబ్ కార్డులను పరిశీలించి అర్హులైన వారికి పునరుద్ధరణ చర్యలు చేపట్టాలనీ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఉన్న ఉపాధి శ్రామికులు ప్రజలు గ్రామ సభలో పాల్గొనవలసినదిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.పీ.ఓ జే. వి. రమణ, పంచాయతీ కార్యదర్శి వి.అనురాధ, ఉపాధి హామీ శ్రామికులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల్లో భక్తులకు పాలకమండలి గుర్తుండిపోయే సేవలు అందించాలి

- శ్రీ ఉమా కోటిలింగేశ్వర స్వామి దేవాలయ పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవంలో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు ఆకాంక్ష



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ నవంబర్ 22**

గోదావరి పుష్కరాలు వస్తున్న తరుణంలో శ్రీ ఉమా కోటిలింగేశ్వర స్వామి ఆలయం పాలకమండలి

ప్రమాణస్వీకారం చేయడం అదృష్టంగా భావించాలని భక్తులకు భక్తులకు గుర్తుండిపోయేలాగా శాశ్వతమైన సేవలు అందించాలని సిటీ ఎమ్మెల్యే శ్రీనివాసు(వాసు) అన్నారు. శ్రీ ఉమా కోటిలింగేశ్వర స్వామి ఆలయం పాలక మండలి శనివారం ఆలయం ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆదిరెడ్డి శ్రీనివాసు మాట్లాడుతూ, రాష్ట్రంలో మంగళగిరి తర్వాత రాజమహేంద్రవరం సిటీ నియోజవర్గంలోని పూర్తిస్థాయిలో దేవాలయ కమిటీలు నియామకం జరిగిందన్నారు. సుమారు రూ.100 కోట్ల రూపాయల వ్యయంతో నగరంలో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. వచ్చే పుష్కరాల నాటికి నగరాన్ని సుందరంగా పర్యావరణంగా, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. నగరంలో కోయ్యాల రమణను ప్రతిపక్ష వైసిపి పార్టీ నాయకులు రాజకీయంగా ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని వాటి అన్నిటిని తట్టుకొని కూటమి పార్టీల విజయానికి ఆయన ఎంతో కష్టపడ్డారని ఆయన సేవలను ఆదిరెడ్డి గుర్తు చేశారు.

కుటమీ పార్టీల మిత్ర ధర్మాన్ని పాటిస్తూ అన్ని పార్టీల లోని సభ్యులకు దేవాలయ పాలకమండలి కమిటీల్లో స్థానం కల్పిస్తూ గౌరవం ఇస్తున్నామన్నారు. పాలకమండలి చైర్మన్ కొయ్యల రమణ మాట్లాడుతూ, ప్రాచీనమైన , చారిత్రకమైన ఆలయానికి చైర్మన్ గా నియమితులు కావడం తన పూర్వజన్మ సుకృతం అన్నారు . తనకు అప్పగించిన బాధ్యతతో భక్తులకు విశ్వాసం చూరకొనేలాగా సేవలందిస్తానన్నారు. అనంతరం పాలకమండలి చైర్మన్, సభ్యులను పెద్ద ఎత్తున ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, జనసేన నాయకులు అత్తి సత్యనారాయణ, వై శ్రీనివాసు, డైరెక్టర్లు పిల్లి ప్రసాదు, ముంగండ ముంగండ త్రివేణి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లిగూడెం సబ్ డివిజన్‌లో ఐజీ వార్షిక తనిఖీలు





## పోలీసు పనితీరుపై సమగ్ర పరిశీలన – కీలక కేసుల దర్యాప్తుపై సూచనలు

**తాడేపల్లిగూడెం , పెన్ పవర్ నవంబర్ 22:** పశ్చిమ గోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెం సబ్ డివిజనల్ పోలీసు కార్యాలయం మరియు రూరల్ పోలీసు స్టేషన్‌లలో శనివారం ఏలూరు రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ జి.వి.జి. అశోక్ కుమార్, వార్షిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా సందర్శనకు వచ్చిన ఐజీ గారిని ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, మరియు ఇతర ఉన్నతాధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పోలీసు సిబ్బంది గౌరవ వందనం సమర్పించింది.

తనిఖీల్లో భాగంగా ఐజీ గారు వివిధ కేసుల రికార్డులను పరిశీలించి, సబ్ డివిజన్ పరిధిలోని పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతిపై సమీక్ష సాగించారు. సాక్ష్యాల సేకరణ, న్యాయపరమైన విధానాలు, సాంకేతిక అంశాల వినియోగంపై అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు.

విధుల్లో ప్రతిభ చూపిన రూరల్ సర్కిల్ పోలీసు సిబ్బందిని ఐజీ రివార్డులకు ఎంపిక చేయగా, ఇలాంటి గుర్తింపులు పోలీసు సిబ్బందిలో నిబద్ధతను పెంచుతాయని ఆయన అభినందించారు.

### రోడ్డు ప్రమాదాల తగ్గింపులో పురోగతి

తనిఖీల అనంతరం ఐజీ మీడియాతో మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నియంత్రణలో రేంజ్‌లో గణనీయమైన పురోగతి కనిపిస్తోందని చెప్పారు. గత ఏడాదితో పోలిస్తే ప్రమాదాలు తగ్గాయని తెలిపారు. రాత్రి వేళల్లో హైవే ప్రాంతాల్లో ముమ్మర వాహన తనిఖీలు, టోల్‌గేట్ల వద్ద డ్రంకెన్ డ్రైవింగ్ పరీక్షలు, 'స్టాప్, వాష్ అండ్ గో' కార్యక్రమాలు అమలు చేస్తుండడం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని వెల్లడించారు. ప్రైవేట్ బస్సుల్లో ఎమర్జెన్సీ డోర్లు, లగేజ్ కంపార్ట్‌మెంట్‌ల తనిఖీలను క్రమం తప్పకుండా కొనసాగిస్తున్నట్లు వివరించారు.

### గంజాయి రవాణాపై ఐజీ హెచ్చరిక

గంజాయి అక్రమ రవాణా, వినియోగంపై ఏలూరు రేంజ్‌లో కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఐజీ స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో మాదక ద్రవ్య కేసుల్లో పాల్గొన్న పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా ఉంచి, అవసరమైతే పీడీ యాక్ట్‌ను కూడా అమలు చేయడంలో వెనుకాడబోమని హెచ్చరించారు. ప్రస్తుతం రేంజ్ పరిధిలో గంజాయి కార్యకలాపాలు పూర్తిగా అదుపులో ఉన్నాయని తెలిపారు.

### మహిళలపై నేరాలకు ప్రత్యేక దృష్టి

మహిళలు, చిన్నారులపై నేరాల విషయంలో వేగవంతమైన విచారణకు ప్రాధాన్యమిస్తున్నామని ఐజీ గారు తెలిపారు. పాలకొల్లులో వృద్ధ మహిళ హత్య కేసును 8 నెలల్లో పూర్తిచేసి, నిందితులకు జీవిత ఖైదు శిక్ష వచ్చేలా చర్యలు తీసుకోవడం తమ పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం డీఎస్పీ డి. విశ్వనాథ్, రూరల్ సీఐ రవి కుమార్, ఎస్సై జె.వి.ఎన్. ప్రసాద్‌తో పాటు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి తరానికి తెలుగు సాహిత్యంను పరిచయం చేయడంలో కవులు ముఖ్య భూమిక





–ఎమ్మెల్యే సత్యానందరావు..

**అంబాజీపేట, పెన్ పవర్ నవంబర్ 22,** నేటి తరానికి తెలుగు సాహిత్యంను సమాజంలో ఐక్యత, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణలో కవులు, కళాకారులు పాత్ర ఎంతో ఉందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ది అరిగెల బలరామ్మూర్తి సాహితీ కళాపీఠం తృతీయ వార్షికోత్సవం సంబరాలు శనివారం ఘనంగా జరిగాయి. అంబాజీపేట కొర్లపాటి వారిపాలెంలో వేంచేసి ఉన్న శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయ సమీపంలోని సామాజిక భవనంలో కవితా పోటీలలో పాల్గొన్న కవులకు సత్కార సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు మాట్లాడుతూ గత కాలంలో కవులకు, కళాకారులకు ఎంతో ఆదరణ ఉండేదని,నేడు కంప్యూటర్ యుగంలో కాలక్రమేణ ఆదరణ తగ్గిందన్నారు. నేటి తరానికి తెలుగు సాహిత్యంను పరిచయం చేసే కవులు కనుమరుగవుతున్న దశలో స్వతహాగా కవి అయిన అంబాజీపేటకు చెందిన బలరాముమూర్తి కవులను, కళాకారులను సమాజానికి పరిచయం చేయాలనే ఆలోచనతో ది అరిగెల బలరామమూర్తి సాహితీ కళాపీఠం ప్రారంభించడం అభినందనీయమన్నారు. అలాగే బలరామమూర్తి పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి,కేకును కోసి ఘనంగా సత్కరించారు.అనంతరం సాహిత్య కళాపీఠం తృతీయ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కవితా పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అలాగే బలరామూర్తికి వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, కవులు, కళాకారులు, ప్రత్యేక ఆహ్వానితులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జాతీయ ప్రెస్ కౌన్సిల్ కార్యవర్గ సభ్యుడుగా ఇటీవల నియమితులైన కొర్లపాటివారిపాలెంకు చెందిన సీనియర్ పాత్రికేయులు పరసా సుబ్బారావును ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి డి.శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి ఎ.ఉదయ భాస్కర్, శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్, అమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం కమిటీ చైర్మన్ కంచిపల్లి అబ్బులు, గ్రామ సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల కార్పొరేషన్ డైరెక్టర్ అంబటి భూలక్ష్మి, ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్ చిట్టూరి శ్రీనివాస్, కొర్లపాటి ఢిల్లీ,మైపాల తాతాజీ, కొర్లపాటి గోపి, రవణం రాము, గూడాల ఫణి, నాగాబత్తుల సుబ్బారావు, శంకర బాలాజీ, మేడిది శ్రీనివాసరావు, దొమ్మేటి సాయికృష్ణ, నాగవరపు నాగరాజు,సొసైటీ చైర్మన్లు అరిగెల సూరిబాబు, అల్లాడ రవి,సుంకర గణపతిరావు, రంపం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పవన్ రాకను పురస్కరించుకుని ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యేలు







**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 22.** ద్వారకాతిరుమల మండలం ఐ ఎస్ జగన్నాధపురం గ్రామ శివారులో ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఈనెల 24వ తేదీనదర్శించుకోనున్నారు. నీ నేపథ్యంలో గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు, పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు, జనసేన గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజులు ఏర్పాట్లను శనివారం పరిశీలించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకోనున్నారు. పలు పనులకు సంబంధించి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు వంటి కార్యక్రమాలు చేపడతారు. అయితే ఆయన పాల్గొనే కార్యక్రమాల్లో ఇటువంటి ఇబ్బందులు ఎదురవకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు సలహాలు అందించారు. వారి వెంట స్థానిక జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షులు దాకారపు నరసింహమూర్తి, సొసైటీ అధ్యక్షులు అక్కిశెట్టి సుధాకర్, అద్దంకి శేఖర్, మహంకాళి, ఐటీ కోఆర్డినేటర్ ఉన్నమట్ల సత్య కిరణ్, నల్లజర్ల మండల జనసేన పార్టీ కార్యదర్శి కొత్తపల్లి హరిబాబు, టిడిపి, బిజెపి నాయకులు, ఆలయ, రెవెన్యూ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఇది ఇలా ఉంటే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా జగన్నాధపురం గ్రామాన్ని జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ సందర్శించారు. పోలీసు అధికారులతో కలిసి అక్కడ భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. పర్యటన మార్గాలు, సభా స్థలం, పార్కింగ్ ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు వంటి వాటిపై చర్చించారు. వాహనాలకు పార్కింగ్ తో పాటు ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఆయన వెంట పోలీసు అధికారులు ఉన్నారు.

# పిలిచి పదవి ఇస్తామన్నా వద్దంటున్నారా




బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

తెలుగుదేశం పార్టీలో సీనియర్ నేతగా ఉన్న దేవినేని ఉమామహేశ్వరరావును రాజ్యసభకు పంపడంపై పార్టీలో చర్చ జరుగుతుంది. మరో ఆరు నెలలో రాజ్యసభ స్థానాలు ఆంధ్రప్రదేశ్ లో ఖాళీ అవుతున్నాయి. ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాలను దక్కించుకుంటే ఆరేళ్ల పాటు పదవికి ఢోకా ఉండదు. అనేక మంది సీనియర్ నేతలు రాజ్యసభ రేసులో ఉన్నారు. అయితే దేవినేని ఉమామహేశ్వరరావుకు పెద్ద వయసు మించిపోలేదు. ఆయనను రాజ్యసభ కు పంపే కంటే ఎమ్మెల్సీ ఇవ్వడం మంచిదన్న అభిప్రాయం కూడా ఆయన అనుచరుల నుంచి వ్యక్తమవుతుంది. కానీ పార్టీ అగ్రనాయకత్వం ఆలోచనలు ఎలా ఉన్నాయన్న దానిపై ఇంకా క్లారిటీ మాత్రం రాలేదు రాజ్యసభ స్థానానికి వెళ్లారంటే ఇక ప్రత్యక్ష రాజకీయాలతో పాటు రాష్ట్ర రాజకీయాలకు కూడా దూరమయినట్లే భావించాల్సి ఉంటుంది. ప్రజలతో నేరుగా సంబంధం లేని పోస్టు కావడంతో దానిపై దేవినేని ఉమ లాంటి వ్యక్తులు అంతగా ఆసక్తి చూపరు. దేవినేని ఉమామహేశ్వరరావు రాజకీయమంతా టీడీపీలోనే కొనసాగుతుంది. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1999 లో ఆయన నందిగామ నుంచి రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 2004లోనూ ఆయన నందిగామ నుంచి ఎన్నికయ్యారు. తర్వాత నందిగామ నియోజకవర్గం రిజర్వ్డ్ కావడంతో పార్టీ అధినాయకత్వం సూచన మేరకు మైలవరానికి షిఫ్ట్ అయ్యారు.

2009, 2014 ఎన్నికల్లో దేవినేని ఉమ మైలవరం నుంచి ఎన్నికయ్యారు. 2019 ఎన్నికల్లో మాత్రం తొలిసారి ఓటమి పాలయ్యారు దేవినేని ఉమ వ్యవహారంలో అధినాయకత్వం ఆలోచన ఎలా ఉందన్నది ఎవరికీ అర్థం కావడం లేదు. ఉమ ఇక్కడుంటే మళ్లీ కృష్ణా జిల్లా రాజకీయాల్లో గ్రూపు తగాదాలు ఎక్కువవుతాయన్న వాదనలను కూడా పార్టీ నాయకత్వం పరిగణనలోకి తీసుకునే అవకాశముంది. అదే సమయంలో దేవినేని ఉమను రాజ్యసభకు పంపాలంటే సామాజికవర్గం కూడా కొంత అడ్డంకి గా మారుతుంది. ఈ నేపథ్యంలో దేవినేని ఉమకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చిఇక్కడే కొనసాగిస్తారా? లేక వచ్చే ఎన్నికల్లో నందిగామ జనరల్ నియోజకవర్గం అయితే అక్కడి నుంచి పోటీ చేయవచ్చని సర్ది చెబుతారా? అన్నది ఇంకా తేలలేదు. రాజ్యసభ పదవి మాత్రం తనకు వద్దంటే వద్దని మాత్రం దేవినేని ఉమ చెబుతున్నట్లు తెలిసింది. పదవి ఇస్తామని ఎవరూ చెప్పకపోయినా.. తనకు పిలిచి పదవి రాజ్యసభ ఇస్తామన్నావద్దని చెబుతానని దేవినేని సన్నిహితుల వద్ద వ్యాఖ్యానిస్తున్నారట.

# లోకల్ బాడీస్.. బాయ్ కాట్... వైసీపీ వ్యూహం...




బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలబడుతుందా? అసలు నిలబడగలదా? కూటమి దూకుడును తట్టుకోగలదా? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. 2021లో స్థానిక సంస్థల ఎన్నికలు ఎలా జరిగాయో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి స్పష్టంగా తెలుసు. ఒకవైపు వలంటీర్ల ఒత్తిడి, మరోవైపు వ్యవస్థల మద్దతు, కనీసం టిడిపి నేతలకు నామినేషన్ వేసే ఛాన్స్ కూడా ఇవ్వలేదు. జిల్లా పరిషత్తులు ఏకంగా ఏకగ్రీవం అయ్యాయి. ఎంపీటీసీ స్థానాల్లో పోటీ లేకుండా పోయింది. పోలింగ్ బూత్ లకు వెళ్లి మరి ఓట్లు వేసుకున్న చరిత్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీది. అటువంటి పార్టీ ఇప్పుడు ప్రతిపక్షంలోకి మారింది. అధికారపక్షంగా తాము చేసిన వ్యవహారం తెలియంది కాదు. అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దాదాపు పాల్గొనక పోవచ్చు.2019లో గెలిచింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. తరువాత అన్ని రకాల ఎన్నికల్లోనూ ఆపార్టీదే హవా. అంతకుముందు 2006, 2013లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. ప్రత్యర్థులకు అప్పట్లో అవకాశం ఉండేది. 2006లో టిడిపి గణనీయమైన స్థానిక సంస్థలను సొంతం చేసుకుంది. 2013లో సైతం సత్తా చాటింది. కానీ 2021 లో మాత్రం తెలుగుదేశం పార్టీ కనీసం నామినేషన్లు కూడా వేయలేకపోయింది. అంతలా సాగింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హవా. తొలుత సర్పంచ్ ఎన్నికలు జరిగాయి. 80% వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దక్కించుకుంది. భయపెట్టి మరి పంచాయితీలను కైవసం చేసుకున్న సందర్భం వచ్చింది. అదే దూకుడుతో మున్సిపల్ ఎన్నికల్లో కూడా తన ప్రభావం చూపింది. కనీసం రాజకీయ ప్రత్యర్థులు నామినేషన్లు వేయకుండా చేసింది. నగరాలతో పాటు పట్టణాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వశం అయ్యాయి. చివరకు మండల పరిషత్తులతోపాటు జిల్లా పరిషత్తులు సైతం ఏకపక్షంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సొంతం చేసుకుంది. అయితే ఇంతలా చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 2024 ఎన్నికల్లో అతి దారుణంగా ఓడిపోయింది.అయితే పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ కూడా దక్కలేదు. దానికి వైసీపీ చెబుతున్న కారణం అధికార పార్టీ అంతులేని అధికార దుర్వినియోగం. మరి అంతకుముందు వైసీపీ హయాంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల గురించి ప్రస్తావిస్తే మాత్రం.. అదంతా ప్రజాస్వామ్య యుతంగా జరిగినట్లు చెబుతోంది. నువ్వు నేర్పిన విద్య నీరజాక్ష అన్నట్టు.. కచ్చితంగా అప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో తప్పు చేసి ఉంటే.. పులివెందుల ఉప ఎన్నికల్లో సైతం టిడిపి కూటమి ప్రభుత్వం తప్పు చేసినట్టే. అధికార పార్టీ తన ప్రభావం చూపినట్టే. దానిని పసిగడితే మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తుంది. చూడాలి మరి ఏం జరుగుతుందో?

# రగులుతున్న అమరావతి

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666



రాజధాని అమరావతి కోసం భూములు ఇచ్చిన రైతులు ఒక కమిటీగా ఏర్పడి ఈ మధ్యనే గుంటూరులో ఒక సమావేశం నిర్వహించారు. వారి మాటల్లో రాజధాని కోసం భూములు ఇచ్చి అధికారులతో మాటలు పడాల్సిన కర్మ పట్టిందే అన్న బాధ ఎక్కువగా కనిపించింది. చంద్రబాబుపై నమ్మకంతో 29 గ్రామాల ప్రజలు భూములు ఇస్తే తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై ప్రభుత్వం నత్త నడకన పనిచేస్తోంది అనేది వారి ప్రధాన ఆరోపణ. ముఖ్యంగా సిఆర్డిఏ అధికారులు కలవడానికి నానా అగుచాట్లు పడవలసి వస్తుందని అధికారులు ఏమాత్రం విలువ ఇవ్వడం లేదని వారు వాపోతున్నారు. నిజానికి 2019-24 మధ్య కాలంలో అమరావతినిపూర్తిగా పక్కన పెట్టేసిన జగన్ ప్రభుత్వంపై మొట్టమొదట ఉద్యమాలు చేసింది తామే అని దాని ఫలితంగా 2024 ఎన్నికల్లో కూటమి పెద్ద విజయం సాధించింది అనీ అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారులుకారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. అమరావతి రైతులు వినిపిస్తున్న ప్రధాన సమస్యలు ఇవి

1) గ్రామ కంఠం సమస్య-గెజిట్ నోటిఫికేషన్ ఆలస్యం

ప్రధానంగా అమరావతి రైతులు ఎదుర్కొంటున్న సమస్య అసలు రాజధాని బౌండరీస్ ఎక్కడని. ఇంతవరకు అమరావతి గెజిట్ నోటిఫికేషన్ రాకపోవడంతో రాజధాని ఎల్లలపై సందిగ్దత అలాగే కొనసాగుతుంది. అదిగాక

గ్రామ కంఠాల సమస్య అలాగే నిలిచిపోయింది. నిజానికి ప్రభుత్వం, అధికారులు దృష్టి పెడితే పది పదిహేను రోజుల్లో ఈ సమస్యను పరిష్కరించవచ్చు. కానీ కూటమి వచ్చి ఏడాదిన్నర గడిచినా ఇప్పటికి సమస్య అలాగేఉంది.

2) మహిళల్ని, చిన్న రైతులని అవమానిస్తున్నారు

%జ=ణూ% అధికారులు మహిళలు, చిన్నకారు రైతులతో మాట్లాడే విధానం అసలు బాలేదని రాజధాని కోసం భూములు ఇచ్చి ఉద్యమాలు చేసిన తమతో వారి వ్యవహార శైలి ఏమాత్రం బాగుండడం లేదనేది వారి ఆరోపణ.

ముఖ్యమంత్రి చంద్రబాబుపై తమకు వ్యతిరేకత లేదని కానీ కింద ఉన్న నాయకులు అధికారులు తమ సమస్యలు పట్టించుకోవడంలేదని విమర్శిస్తున్నారు.

3) భూములు ఇవ్వని పొలాల్లో ఇచ్చిన వారికి ప్లాట్లు

అమరావతికి 29 గ్రామాల ప్రజలు భూములు ఇవ్వగా ఆయా గ్రామాల్లో ఇంకా కొన్ని పొలాల భూ సమీకరణ జరగాల్సి ఉంది. భూములు ఇచ్చిన రైతులకు ఇంకా రిటర్నబుల్ ఫ్లాట్స్ ఇచ్చే విషయంలో పనులు నత్త

నడకన సాగుతున్నాయి. అంతేకాకుండా ఇంకా భూములు ఇవ్వని 1250 ఎకరాల్లో రోడ్లు వేయడం కోసం నోటిఫికేషన్ ఇచ్చారు. దానితో అక్కడ రైతులు కూడా ఆందోళన చేస్తున్నారు. ఈ వ్యవహారం అంతా గజిబిజిగాతయారైంది.

4) ఇప్పటికీ అమరావతి రైతులపై కేసులు అలానే ఉన్నాయి

అలానే ఉన్నాయి

2019-24 మధ్య కాలంలో జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు రాజధానుల బిల్లుకు వ్యతిరేకంగా పోరాటం చేసిన అమరావతి రైతుల %జీూజ% నాయకులపై నమోదు చేసిన కేసులు ఇప్పటికే అలాగే ఉన్నాయి. వీలైనంతత్వరగా తొలగించాలని రైతులు ఆందోళన చేస్తున్నారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడిచిపోయినా ఎన్నికల్లో ఇచ్చిన ఆ హామీ అలాగే ఉండిపోయింది.ప్రభుత్వం వచ్చిన కొత్తలో మున్సిపల్ మంత్రినారాయణ కలిసి అమరావతి జేఏసీ 14 సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు. అయితే వాటిలో నెరవేరింది మాత్రం కేవలం ఒక్కటే. అది రైతులు ఇచ్చిన భూములకు ఏడాది పొడవునా ఇచ్చే కౌలు. అలాగే అమరావతిలోఉన్న అసైండ్ భూములకు సంబంధించి ఇచ్చే నష్ట పరిహారంపై ఇప్పట్లో ఏమి తేల్చలేదని స్పష్టత రైతులకు ఇచ్చేసింది ప్రభుత్వం. మిగిలిన 12 సమస్యలపై ప్రభుత్వం గానీ సిఆర్డిఏ అధికారులు కానీ ఏమి తేల్చకుండాఉండడం వల్ల రైతుల నుంచి జేఏసీ నాయకులు పలు విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు వాపోతున్నారు. ఈ నెలాఖరున మరోసారి సమావేశమై తమ తదుపరి కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామనిఅమరావతి రైతుల JAC చెబుతోంది.

# విశాఖలో స్థలాల కోసం అన్వేషణ

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666




'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంతో దూసుకుపోతున్న కూటమి ప్రభుత్వం.. విశాఖలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో రూ. 13.21 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది. ఈ మేరకు వివిధకంపెనీలతో 613 ఎంవోయూలు కుదుర్చుకుంది. అందులో విశాఖ కేంద్రంగా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు రూ. లక్ష కోట్ల విలువగల 99 ఒప్పందాలు ఉన్నాయి. పెట్టుబడులు పెట్టడానికి ముందుకువచ్చినకంపెనీలు.. పరిశ్రమల ఏర్పాటు చేసేందుకు భూములు సిద్ధం చేసి, విద్యుత్, నీటి సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోంది.తమది స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానమంటూదూసుకెళ్తోంది కూటమి ప్రభుత్వం. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఇటీవల విశాఖలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆ మేరకు పెట్టుబడులు రాబట్టడంలో విజయంసాధించింది. ఈ సదస్సులో రూ. 13.21 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. మొత్తం 613 ఎంవోయూలు కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఇందులో విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటు కానున్న సంస్థలకు సంబంధించి 99 ఒప్పందాలు ఉన్నాయి. వీటి ద్వారా రూ. 98,917 కోట్లు పెట్టుబడులు రానున్నాయి. అయితే కేవలం అవగాహన ఒప్పందాలతోనే సరిపెట్టకుండా.. వీలైనంత త్వరగాకార్యరూపం దాల్చేలా చర్యలు ప్రారంభించింది.విశాఖలో ఏర్పాటయ్యే పరిశ్రమలకు సంబంధించి కుదిరిన ఎంవోయూలను అమలు చేసేలా ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఈ మేరకు ఇప్పటికే కార్యాచరణ రూపొందించామని

కలెక్టర్ హరేంధిర ప్రసాద్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు (ఏపీఈడీబీ) సూచనల మేరకు.. ఆయా పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూ కేటాయింపులు, విద్యుత్తు కనెక్షన్, నీటిసదుపాయాల కల్పన, ఇతర మౌలిక వసతుల ఏర్పాటుకు తర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ మేరకు గురువారం జరిగిన మీడియా సమావేశంలో కలెక్టర్ వెల్లడించారు.పరిశ్రమల ఏర్పాటు కోసం 500 నుంచి 600ఎకరాల భూములు ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. వీటికి అదనంగా 1200 ఎకరాలను విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ ( వీఎంఆర్డీఏ) ద్వారా సమీకరించేందుకుప్రణాళిక చేస్తున్నామని వెల్లడించారు. మరోవైపు, విశాఖ సీఐఐ సదస్సులో కుదిరిన ఒప్పందాల్లో.. అధిక శాతం ఐటీ, టూరిజం, డేటా సెంటర్లకు సంబంధించిన పెట్టుబడులు ఉన్నాయని కలెక్టర్ చెప్పారు. ఇందులో 7 ఐటీ

సంస్థలకు ఇప్పటికే భూమి పూజ కార్యక్రమాలు పూర్తి అయినట్లు వెల్లడించారు. కాగా, ఈ మొత్తం పెట్టుబడులు పూర్తి స్థాయిలో కార్యరూపం దాల్చితే.. 2,58,089 మందికి ఉద్యోగాలు లభించే అవకాశం కలుగుతుందనిఆయన చెప్పారు.మరోవైపు, విశాఖ సీఐఐ సదస్సుకు 60 దేశాల నుంచి 4,975 మంది ప్రతినిధులు వచ్చారు. వీరిలో అంతర్జాతీయ ప్రతినిధులు 640 మంది ఉండగా, దేశీయ ప్రతినిధులు 1135 మంది ఉన్నారు. 185మంది దౌత్యవేత్తలతో పాటు ఎంవోయూల భాగస్వాములు 1,575 మంది సదస్సుకు హాజరయ్యారు. రెండ్రోజుల సదస్సులో 41 సెషన్లు నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 24 ద్వైపాక్షిక సమావేశాల్లో, 16 వ్యాపారసమావేశాల్లో పాల్గొన్నారు.

# వన్ టైమ్ ఎంపీగానే గోరంట్ల



బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

మాజీ పార్లమెంటు సభ్యుడు గోరంట్ల మాధవ్ కు ఈసారి కూడా వైసీపీలో టిక్కెట్ దొరకడం కష్టమే. ఆయన అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పార్టీ అధికారంలోకి వస్తే రాజ్యసభ లేదా ఎమ్మెల్సీ వంటినామినేటెడ్ పోస్టు ఇస్తారేమో కానీ ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం మాత్రం ఇక దొరకదన్నది పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. ఆయన వరసగా అనేక వివాదాలలో కూరుకున్నందున, పార్టీకి ఇబ్బందికరంగా మారినందున ఆయనకు ఎక్కడా అసెంబ్లీ, పార్లమెంటు టిక్కెట్ ఇచ్చే అవకాశం లేదని తెలిసింది. గోరంట్ల మాధవ్ కు కూడా ఇటీవల కాలంలో చూచాయగా ఈ విషయాన్ని పార్టీ నాయకత్వం చెప్పినట్లుపెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. పోలీస్ శాఖలో సర్కిల్ ఇన్స్ పెక్టర్ గా, పోలీస్ అధికారుల సంఘం నేతగా ఉండి, ఉద్యోగానికి స్వచ్ఛంద పదవీ విరమణ చేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. జగన్ హిందూపురంలోబీసీలకు టిక్కెట్ ఇవ్వాలనుకుంటున్న జగన్ కు గోరంట్ల మంచి ఛాయిస్ గా కనిపించారు. దీంతో ఆయనకు ఈ ఎన్నికల్లో హిందూపురం పార్లమెంటు టిక్కెట్ దక్కింది. అన్నీ కలిసొచ్చి విజయం సాధించారు. గెలిచినతర్వాత అనేక వివాదాల్లో చిక్కుకున్నారు. పార్లమెంటు సభ్యుడిగా మంచి పేరు తెచ్చుకున్నా వ్యక్తిగత విషయాలతో ఆయన ఇబ్బంది పడ్డారు. పార్టీని కూడా ఇబ్బందుల్లోకి నెట్టారు. సామాజికవర్గం కోటాలో తనకు సీటుదక్కుతుందని ఇన్నాళ్లు భావించిన గోరంట్ల మాధవ్ కు మాత్రం ఇక ఆశ నెరవేరనట్లేనని అనుకోవాలి... వైసీపీకి నమ్మకమైన నేతగా గోరంట్ల మాధవ్ ఉన్నప్పటికీ ఆయన పత్తికొండ, రాప్తాడు నియోజకవర్గాలపై కన్నేశారు.కానీ అక్కడ అప్పటికే వైసీపీకి చెందిన బలమైన నేతలున్న కారణంగా వచ్చే ఎన్నికల్లోనూ ఎక్కడా గోరంట్ల మాధవ్ కు సీటు దక్కే అవకాశాలు లేవు. తమ నియోజకవర్గాల్లో వేలు పెడుతున్నారంటూ అక్కడి నేతలుగోరంట్ల మాధవ్ పై వైసీపీ నాయకత్వానికి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. దీంతో వైసీపీ కి చెందిన ముఖ్య నాయకుడు ద్వారా జగన్ గోరంట్లకు సమాచారం పంపారని, ఆ నియోజకవర్గాల్లో వేలు పెట్టవద్దని సూచించినట్లుతెలిసింది. వైసీపీ అధికారంలోకి వస్తే నామినేట్ పదవి మాత్రం ఖచ్చితంగా దక్కుతుంది. అందుకే గోరంట్ల మాధవ్ ఇటీవల కాలంలో సైలెంట్ గా ఉన్నారు.

## సూర్యకు షాక్.. ముస్తాఖ్ అలీ ట్రోఫీలో ముంబై కెప్టెన్‌గా టీమిండియా ఆల్ రౌండర్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ కు బిగ్ షాక్ తగిలింది. దేశవాళీ టీ20 టోర్నీసయ్యద్ ముస్తాఖ్ అలీ ట్రోఫీకి ముంబై కెప్టెన్ గా సూర్యకు స్క్వాడ్ లో ఛాన్స్ ఇచ్చినా కెప్టెన్ గా ఎంపిక చేయలేదు. నవంబర్ 26 నుంచి ప్రారంభం కానున్న ఈ మెగా టోర్నీకి శనివారం (నవంబర్ 22) 17 మంది సభ్యులతో కూడిన ముంబై స్క్వాడ్ ను ప్రకటించారు. ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్ కు కెప్టెన్సీ అప్పగించింది. ఇటీవలే రంజీ ట్రోఫీలో ముంబై కెప్టెన్ గా వ్యవహరించిన ఠాకూర్.. రానున్న ముస్తాఖ్ అలీ ట్రోఫీలోనూ ముంబై జట్టును

**నడిపించనున్నాడు.**

ప్లేయర్ గానే సూర్యను సెలక్ట్ చేయడానికి కారణం లేకపోలేదు. డిసెంబర్ లో సౌతాఫ్రికాతో ఇండియా ఐదు మ్యాచ్ ల టీ20 సిరీస్ ఆడనుంది. ఇండియాను సూర్య కెప్టెన్ కావడంతో సయ్యద్ ముస్తాఖ్ అలీ ట్రోఫీలో కొన్ని మ్యాటిక్ లకు అందుబాటులో ఉండే అవకాశం లేదు. ఈ కారణంగానే సూర్యను కేవలం ప్లేయర్ గానే సెలక్ట్ చేశారు. ఈ టోర్నీలో ముంబై తమ లీగ్ మ్యాచ్‌లను లక్నోలో అటల్ బిహారీ వాజ్‌పేయి ఎకానా క్రికెట్ స్టేడియంలో ఆడనుంది. శార్దూల్ ఠాకూర్ కెప్టెన్సీలోని ముంబై జట్టు డిఫెండింగ్ ఛాంపియన్‌లగా బరిలోకి దిగుతోంది. నవంబర్ 26న లక్నోలో జరిగే టోర్నమెంట్ ప్రారంభ మ్యాచ్‌లో ముంబై జట్టు రైల్వేస్‌తో తలపడుతుంది.

2024%-%25 సీజన్ లో టైటిల్ గెలిచిన ముంబై జట్టు పటిష్టంగా కనిపిస్తోంది. శివమ్ దుబే, అజింక్య రహానే , సర్ఫరాజ్

ఖాన్, ఆయుష్ మాత్రేలతో కూడిన బ్యాటింగ్ లైనప్ దుర్బేధ్యంగా కనిపిస్తుంది. ఈ జట్టులో హార్దిక్ తమోర్ తో పాటు వికెట్ కీపర్ గా అంగ్క్రిష్ రఘువంశీ తుషార్ దేశ్ పాండే, తనుష్ కోటియన్ సత్తా చాటడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ సీజన్ రంజీ ట్రోఫీలో ఐదు మ్యాచ్‌ల్లో మూడు సెంచరీలు, ఒక అర్ధ సెంచరీతో 530 పరుగులు చేసిన సిద్ధేష్ లాడ్ కూడా స్క్వాడ్ లో ఉండడం ముంబై బలాన్ని మరింత పెంచుతుంది. ఎలైట్ డివిజన్ నవంబర్ 26 నుండి డిసెంబర్ 18 వరకు జరుగుతుంది. టోర్నీ మొదటి రౌండ్ లక్నో, హైదరాబాద్, అహ్మదాబాద్, కోల్‌కతాలో జరుగుతుంది. నాకౌట్ మ్యాచ్ లు ఇండోర్‌లో జరగనున్నాయి.

**ముస్తాఖ్ అలీ ట్రోఫీ ముంబై జట్టు:**

శార్దూల్ ఠాకూర్ (కెప్టెన్), హార్దిక్ తమోర్ (వికెట్ కీపర్), అంగ్క్రిష్ రఘువంశీ (వికెట్ కీపర్), అజింక్యా రహానే, ఆయుష్ మ్హాత్రే, సూర్యకుమార్ యాదవ్, సర్ఫరాజ్ ఖాన్, సిద్ధేష్ లాడ్, శివమ్ దూబే, సాయిరాజ్ పటేల్, ముషీర్ ఖాన్, సూర్యన్స్ షెగ్డే, అథర్వ అంకోల్కేర్,తనిష్ కొటియన్, షామ్స్ ములని, తుషార్ దేశ్ పాండే, ఇర్ఫాన్ ఉమైర్

## హెడ్ విధ్వంసక సెంచరీ.. 123 ఏళ్ల ప్రపంచ రికార్డు బద్దలు.. రెండు రోజుల్లోనే యాషెస్ టెస్ట్ ఖతం!

### పెర్త్ టెస్టులో ట్రావిస్ హెడ్ విధ్వంసక సెంచరీ

### నాలుగో ఇన్నింగ్స్‌లో వేగవంతమైన శతకంతో 123 ఏళ్ల రికార్డు బద్దలు

### రెండు రోజుల్లోనే ముగిసిన మ్యాచ్.. ఇంగ్లండ్‌పై ఆసీస్ 8 వికెట్ల గెలుపు

### మ్యాచ్‌లో 10 వికెట్లు పడగొట్టి కీలక పాత్ర పోషించిన మిచెల్ స్టార్క్



**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ చరిత్రలో కొన్ని ఇన్నింగ్స్‌లు చిరస్థాయిగా నిలిచిపోతాయి. అలాంటి ఒక అద్భుతమైన, విధ్వంసకరమైన ఇన్నింగ్స్‌తో ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిస్ హెడ్ ప్రపంచ రికార్డు సృష్టించాడు. ప్రతిష్ఠాత్మక యాషెస్ సిరీస్‌లో భాగంగా పెర్త్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టెస్టులో హెడ్ కేవలం 69 బంతుల్లోనే సెంచరీ సాధించి, 123 ఏళ్ల నాటి రికార్డును బద్దలు కొట్టాడు. హెడ్ అద్భుత ప్రదర్శనతో ఆస్ట్రేలియా కేవలం రెండు రోజుల్లోనే విజయం సాధించి, సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఈ మ్యాచ్‌లో రెండో ఇన్నింగ్స్‌లో 205 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియాకు ట్రావిస్ హెడ్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. టీ20 తరహాలో బ్యాటింగ్ చేసిన హెడ్, కేవలం 83 బంతుల్లో 16 ఫోర్లు, 4 సిక్సర్లతో 123 పరుగులు చేశాడు. తొలి బంతి నుంచే ఇంగ్లండ్ బౌలర్లపై ఎదురుదాడికి దిగి 36 బంతుల్లో అర్ధశతకం, 69 బంతుల్లో శతకం పూర్తి చేశాడు. ఈ క్రమంలో టెస్ట్ క్రికెట్ చరిత్రలో నాలుగో ఇన్నింగ్స్‌లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన ఆటగాడిగా ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. ఇప్పటివరకు ఈ రికార్డు ఇంగ్లండ్ బ్యాటర్ గిల్బర్ట్ జెస్సోప్ పేరిట ఉండేది. జెస్సోప్ 1902లో ఆస్ట్రేలియాపై 76 బంతుల్లో సెంచరీ సాధించగా, 123 ఏళ్ల తర్వాత హెడ్ ఆ రికార్డును అధిగమించాడు.ఈ ఇన్నింగ్స్‌తో హెడ్ మరిన్ని ఘనతలు కూడా సాధించాడు. యాషెస్ సిరీస్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీ చేసిన రెండో ఆస్ట్రేలియా ఆటగాడిగా నిలిచాడు. 2006లో ఆడమ్ గిల్‌క్రిస్ట్ 57 బంతుల్లో సెంచరీ చేసి అగ్రస్థానంలో ఉన్నాడు. అలాగే, ఆస్ట్రేలియా గడ్డపై ఓపెనర్‌గా అత్యంత వేగంగా సెంచరీ చేసిన డేవిడ్ వార్నర్ (69 బంతులు, 2012) రికార్డును హెడ్ సమం చేశాడు.ఈ మ్యాచ్ ఆద్యంతం నాటకీయ పరిణామాల మధ్య సాగింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియాపై 40 పరుగుల ఆధిక్యం సాధించిన ఇంగ్లండ్, రెండో ఇన్నింగ్స్‌లో 65/1తో పటిష్టంగా కనిపించింది. కానీ అక్కడి నుంచి ఆ జట్టు పేకమేడలా కూలిపోయింది. మిచెల్ స్టార్క్ నిప్పులు చెరిగే బంతులకు తోడు, ఇంగ్లండ్ బ్యాటర్ల పేలవ షాట్లతో కేవలం 11 ఓవర్ల వ్యవధిలో 39 పరుగులకే 6 వికెట్లు కోల్పోయింది. ముఖ్యంగా ఆరు బంతుల వ్యవధిలో ఓల్లీ పోప్, హ్యారీ బ్రూక్, జో రూట్‌లను ఔట్ చేసి ఆసీస్ మ్యాచ్‌పై పట్టు సాధించింది. దీంతో ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 164 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం 205 పరుగుల విజయలక్ష్యాన్ని ఆసీస్ 28.2 ఓవర్లలో 2 వికెట్లకు ఛేదించింది. మ్యాచ్ మొత్తమ్మీద 10 వికెట్లు పడగొట్టిన మిచెల్ స్టార్క్ ఆసీస్ విజయంలో కీలక పాత్ర పోషించాడు.ఈ మ్యాచ్ కేవలం 847 బంతుల్లోనే ముగియడం విశేషం. యాషెస్ చరిత్రలో అత్యంత తక్కువ బంతుల్లో ముగిసిన మూడో టెస్టుగా ఇది రికార్డులకెక్కింది. ట్రావిస్ హెడ్ అసాధారణ ఇన్నింగ్స్‌తో సిరీస్‌ను ఘనంగా ప్రారంభించిన ఆస్ట్రేలియా, డిసెంబర్ 4న బ్రిస్బేన్‌లో జరిగే డే-నైట్ టెస్టుకు రెట్టించిన ఉత్సాహంతో సిద్ధమవుతోంది.

## కంగనా తరహాలో కీర్తి సురేష్ బిగ్ డ్రీమ్

సాధారణంగా హీరోయిన్ల కెరీర్ గ్రాఫ్ పెళ్లి తర్వాత స్లో అవుతుందని అంటారు. కానీ కీర్తి సురేష్ మాత్రం ఆ సెంటిమెంట్ కి చెక్ పెట్టేసింది. పెళ్లి తర్వాత ఆమె మరింత జోరుగా దూసుకెళ్తోంది. 'రివాల్వర్ రీటా' ప్రమోషన్స్ లో బిజీగా ఉన్న కీర్తి, తన మనసులో ఉన్న ఒక 'బిగ్ డ్రీమ్' గురించి ఓపెన్ అయ్యింది. అది కేవలం నటనకు సంబంధించినది కాదు, సినిమా మేకింగ్ కి సంబంధించిన ఒక పెద్ద కల. ఇప్పుడు ఇదే ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. కీర్తి సురేష్ తన



ఇంటర్వ్యూలో క్యాజువల్ గా చెప్పిన ఒక మాట ఏమిటంటే.. ఆమె సొంతంగా ఒక స్క్రిప్ట్ రాసుకుంటోందట. అవును, కీర్తికి డైరెక్షన్ చేయాలనే ఆసక్తి ఎప్పటి నుంచో ఉందట. కేవలం గ్లామర్ డాల్ గా మిగిలిపోకుండా, ఒక క్రియేటర్ గా తనను తాను ప్రూవ్ చేసుకోవాలని ఆమె బలంగా కోరుకుంటోంది. ఇది నిజమైతే, కంగనా రనౌత్ లాగా కీర్తి కూడా 'లేడీ డైరెక్టర్' గా మెగాఫోన్ పట్టుకునే రోజు ఎంతో దూరంలో లేదు. యాక్టింగ్ చేస్తూనే డైరెక్షన్ చేయడం అనేది కత్తి మీద సాము లాంటిది. అజయ్ దేవగన్, కంగనా లాంటి కొద్దిమంది మాత్రమే ఈ ఫీట్ ని సక్సెస్ ఫుల్ గా చేయగలిగారు. ఇప్పుడు కీర్తి కూడా ఆ లిస్ట్ లో చేరాలని చూస్తోంది. ఇది ఆమెలోని మల్టీ టాలెంటెడ్ యాంగిల్ ని చూపిస్తోంది. 'మహానటి'గా సావిత్రి గారి బయోపిక్ లో నటించి మెప్పించిన కీర్తి, ఇప్పుడు నిజ జీవితంలో కూడా సావిత్రి గారిలా డైరెక్షన్ వైపు అడుగులు వేస్తుండటం యాదృచ్ఛికమే అయినా ఆసక్తికరంగా ఉంది. ఇక పర్సనల్ లైఫ్ గురించి మాట్లాడుతూ, తన భర్త సినిమాలకు దూరంగా ఉంటారని క్లారిటీ ఇచ్చింది. "ఆయన సినిమాల జోలికే రారు, నాతో నటించే ప్రసక్తే లేదు" అని నవ్వేసింది. ఇది చూస్తుంటే కీర్తి తన ప్రొఫెషనల్ లైఫ్ ని, పర్సనల్ లైఫ్ ని ఎంత బ్యాలెన్స్ గా మైంటైన్ చేస్తుందో అర్థమవుతోంది. భర్త సపోర్ట్ ఉన్నా, తన కెరీర్ ని తన సొంత కాళ్ల మీదే నిలబెట్టుకోవాలనే తపన ఆమెలో కనిపిస్తోంది. మరోవైపు మహిళల భద్రత గురించి కీర్తి చేసిన వ్యాఖ్యలు ఆలోచింపజేసేలా ఉన్నాయి. తనకి, సమంతకి సంబంధించిన ఒక డీప్ ఫేక్ వీడియో క్లిప్ చూసి తాను ఎంతలా భయపడ్డానో చెప్పుకొచ్చింది. టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ, సెలబ్రిటీలకే కాదు సామాన్య మహిళలకు కూడా రక్షణ కరువవుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. విదేశాల్లో ఉన్నంత కఠిన చట్టాలు ఇక్కడ కూడా రావాలని ఆమె కోరుకుంది.



**టీల్ చీర మరియు వెల్వెట్ బ్లౌజ్‌లో ఆర్తి చికరా మెరిసిపో యింది**



**మాళవిక మోహనన్: ప్రతి ఫ్రేమ్‌లో చక్కదనం**

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com